చందా తగ్గించాము రు 3/-

Reg. No. M. 3152.

జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 సంచిక 31 | నెల్లూరు 11-10-35 శుక్రవారము. | సం॥ చందా 3-0-0.

యుద్ధ జ్వాలలు

అడోవానగరము ఇటాలియనుల స్వాధీనమగుట.

అబిసీనియా ప్రభుత్వ ప్రకటన.

విషవాయువులతో నిండిన బాంబులను ఇటాలియనులు ఉపయోగించుట.

ఇటలీరాయబారి అబిసీనియానుండి వెడలిపోవుట.

దానికిలు ప్రాంత్యమున తీవ్రముగు పోరాటము 4 తేది రాత్రి జరిగినది. 1800 మంది అబిసీనియనులు, 700 మంది ఇటాలీయనులు మరణించిరి.

5 తేది వుదయం ఇటలీ విమానములు డెస్సా నగరముమీద బాంబులను వేసెను.

5 తేది గొర్లగోరి నగరము సమీపమునయున్న గోహిరి నగరముపై ఇటాలియనులు బాంబులు వేసిరి. కెన్యా సరిహద్దు కద్దనున్న డోలోనగరమును ఇటలీసేనలు స్వాధీనపరచుకొనిరి. డోలోకు 100 మైళ్లు వాయవ్యపు దిక్కునందున్న గోరాహె నగరముపై ఇటలీ విమానములు బాంబులువేసినవి

6 తేది మధ్యాహ్నమునకు ఇటలీసేనలు గొర్లగోరి నగరమును స్వాధీన మొనర్చుకొనిరి.

అడోవా నగరమునకు 10 మైళ్లో దూరమున యున్న కొండలను స్వాధీనముచేసుకొని ఇటలీ సైనికులు రెండు వైపులనుండి ఫిరంగీలు, పైనుండి విమానములు అడోవానగరముపై అగ్నివర్షము కురిపించుచుండ, అబిసీనియా సైనికులు ఆదాడికి సహింప లేకపోయిరి. ఉదయం 11-30 గంటలకు ఇటలీసేనలు నగరములోనికి ప్రవేశించినవి.

మూడు మార్గములద్వారా ఇటలీసేనలు అబిసీనియాపై దాడివెడలినవి. నీటి సప్లయి విషయమై సైనికులకు చిక్కు కలుగని విధమున ప్రతి ఇటలీ సైనికదళము వెంబడి మంచినీటి తోళ్ల బుంగలను మోసికొనివచ్చు ఒంటెలు పోవుచున్నవి.

అడోవ రంగమున అక్సుము నగరము, ఇటలీ స్వాధీనమగుటచే అడిగ్రాట్, అడోవ, అక్సుము నగరముల మధ్యనున్న 70 మైళ్ల ప్రదేశము ఇటలీ స్వాధీనమైనది.

అడోవ ముట్టడి సందర్భమున ఇటలీ సైనికులు విషవాయువులతో కూడిన బాంబుల నుపయోగించిరని తెలియుచున్నది. అబిసీనియను సైనికులు శత్రుసేనల చెదిరించుటకై తగు సన్నాహములను గావించుచున్నారు. రాస్ కాసగారు కుడివైపున యున్న 80 వేల సైనికులతో ఇటలీసైనికుల చెదిరించుటకై వెళ్లిరి. మరియొక సేన ఎడమవైపున అడిగ్రాట్ ప్రాంత్యమునయున్న సైనికుల చెదిరించుటకై పంపబడినది.

ఇటలీ సేనలకును రాస్ సెయుము సేనలకును పోరాటము జరిగినదనియు 80 ఇటలీ సైనికోద్యోగులు ఒక కలనలు పట్టుపడిరనియు తెలియుచున్నది.

తూర్పు అబిసీనియాయందలి నాయకులు తమ సేనలతో వెళ్లిరి. 15 వేలమంది సేనలతో చక్రవర్తి అల్లుడగు రాస్ డిస్టాగారు ఎరిత్రియాను ప్రవేశించిరనియు, కొన్ని నగరములు స్వాధీనపరచుకొనిరనియు తెలియుచున్నది.

ఇటాలియనుల వశమై యుండిన వాల్వాలు నగరమును అబిసీనియనులు స్వాధీనపరచుకొనిరి. బగదను జిల్లాలో అబిసీనియా సైన్యాధిపతియగు జనరలు నైసాబుగారు, ఇటలీ సైనికులు విషవాయువులతో కూడిన బాంబుల నుపయోగించు చున్నారని అడస్ అబాబ ప్రభుత్వము వారికి తెలియజేసిరి.

ఇటలీ రాయబారి అబిసీనియా వదలి పోవలెను.

అడిస్ అబాబుయందలి ఇటలీ రాయబార వర్గపు కార్యాలయము కుట్రలకును, గూఢచారులకును కేంద్రస్థానమై యుండుటచేతను, ఇందువల్ల ఎతియోపియా శాంతికి భంగము కలుగుచుండుట చేతను అబిసీనియానుండి వెడలిపోవలెనని ఇటలీ రాయబారి కౌంటువిన్సిగారికి, వుత్తర్వు లొసగబడెను. రోము నగరమునందలి అబిసీనియా ప్రతినిధి ప్యాసుపోర్టు తీసికొని రోము నగరము వదలి రావలయునని వుత్తరవులు పంపబడినవి.

అడిస్ అబాబుయందలి అమెరికా పౌరులను సంరక్షించుటకై అమెరికా ప్రజలున్న భవనములన్నిటిమీదను పెద్ద అమెరికా జెండాల నుంచవని యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వమువారు ఉత్తరువులనుపంపిరి. యీ గుర్తులు ఇటలీ ప్రభుత్వము వారికి తెలుపబడినవి. బాంబులు వేయునపుడు అమెరికావారుండు భవనముపై బాంబులు పడకుండునట్లు జాగ్రతపడుటకై ఇటలీవారికి యీ హెచ్చరిక చేయబడెను.

ఇటలీ విమానముల దాడినుండి అడిస్ అబాబును సంరక్షించుటకై కొన్నియేర్పాట్లు గావింపబడినవి. రాత్రిపూట నగరవీథులందు యెచ్చటను దీపములుంచబడవు. ఇండ్లలోని దీపములకాంతి వెలుపలకు కనబడకుండునట్లు మరుగుపరుపవలయునని ఉత్తరవు లివ్వబడినవి. మోటారుబండ్లు రాత్రిపూట పెద్ద దీపములతో వీథులయందు పోకూడదని కఠిన ఉత్తర్వులు గావింపబడినవి. యీ విధమున నగరము రాత్రిపూట ఇటలీ విమానముల నుండి కాపాడబడుచున్నది.

అబిసీనియా ప్రభుత్వ ప్రకటన.

అబిసీనియా ప్రధాన సైనికదళములకును ఇటలీ సేనలకును ఇంకను యుద్ధము ప్రారంభము కాలేదనియు, అచ్చటచ్చట నిలచియున్న దళములు ఇటలీ సైనికుల చెదరించుచున్నవనియు, ఇవి కేవలము సల్ప సంఘర్షణములనియు, వీటిని యుద్ధముగా పరిగణింపకూడదనియు, చక్రవర్తి ఉత్తర్వుల ననుసరించి అబిసీనియా సైనికులు వెనక తగ్గియున్నారేగాని, ఇటలీ సైనికులను ప్రత్యక్షముగ చెదరించుటలేదనియు ఇతియోపియా ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

ఆఫ్రికాయందలి ఇటలీ సైనికుల సంఖ్య.

తూర్పు ఆఫ్రికాలో 2 లక్షలమంది ఇటలీ సైనికులున్నారు. రోడ్లను నిర్మించుటకు మరి ఇతర పనులకు 80 వేలమంది పనివారున్నారు. 850 విమానములున్నవి. 250 టాంకులున్నవి. యీ సేనలో నాలుగింట మూడు భాగములు ఎరిత్రియా యందున్నవి. యీ సంవత్సరాంతములో 450 విమానాలు ఇంకను తూర్పు ఆఫ్రికాకు పంపబడును.

పారిసు పత్రికలు.

అడోవ విజయము ఇటలీకి సంతృప్తిని కలుగ చేయలేదనియు, అందుచే రాయబారములకు ఇటలీ అంగీకరింప వచ్చుననియు పారిసుపత్రికలు ప్రకటించుచున్నవి.

పండిత జవహార్లాల్ నెహ్రూగారు

కాంగ్రెసు మహాసభ లోపుగా పండిత జవహార్లాల్ నెహ్రూగారు ఇండియాకు రాగలరని తెలియుచున్నది.

దక్షిణ ఇండియా రైతు సమాఖ్య

ఆచార్య రంగాగారిట్లు తెలుపుచున్నారు

దక్షిణఇండియా రైతుల యొక్కయు, కార్మికుల యొక్కయు సమ్మేళనమువారు తమ కనీసపు కోర్కెలను గూర్చి కాంగ్రెసు అధ్యక్షునకు మైలాపూరులో యున్న శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి "శ్రీబాగ్"కద్ద మనవి చేసుకొనెదరు. దక్షిణ ఇండియా కార్మిక కర్షకుల క్షేమమును పట్ల కాంగ్రెసు వైఖరిని గూర్చి అధ్యక్షులు కొంత ముచ్చటింతురు.

శ్రీబాగ్ కద్ద 19 వ తేది ఉదయం 11 గంటలకు అఖిలభారత కార్మిక కర్షకుల ప్రతినిధులు సమావేశమై సమాలోచింతురు. కాంగ్రెసు అధ్యక్షుడు అర్ధగంటసేపు మాటలాడెదరు.

కార్మిక కర్షక క్షేమమునందు శ్రద్ధగలవారందరును, మద్రాసు తంబుశెట్టి వీథిలోనుండు ఆంధ్రపత్రికా ఆఫీసు నందుండు కార్యదర్శిగారితో ఉత్తర ప్రత్యుత్తరములను నడపవచ్చును.

పట్నాయక్ గారి బిల్లు

పక్షనాయకులు చర్చించుట.

ధరలు పడిపోయినపుడు పన్నుగూడ తగ్గింపవలెను అని ఎస్టేటుల్యాండు చట్టమును సవరించుటకు పట్నాయక్ గారు గత శాసనసభలో కొని వచ్చిన బిల్లును అన్నిపక్షముల నాయకులు రవిన్యూ మెంబరు మందిరమున సమావేశమై ఇష్టాగోష్టి జరిపిరి. చర్చలో పాల్గొన్నవారు కల్లికోటరాజా, బొబ్బిలిరాజా, మీర్జాపురం జమీందారు, వెంకటగిరి కుమారరాజా, పి. సుబ్బరాయన్, బోడినాయకనూరు జమీందారు, బి. పట్నాయక్, పి. వి. కృష్ణయ్యచౌదరి, చెట్టిరాజా, టి. ఎ. రామలింగం చెట్టియార్, కట్టమంచి రామలింగారెడ్డి, టి. ఎం. నారాయణస్వామి పిళ్లె గార్లు.

రాజధానిలోని జమీందారీ ప్రదేశములలో జమీందారీ రైతుల యొక్కయు, జమీందారుల యొక్కయు, కష్ట నిష్ఠురములను విచారించుటకు రెవిన్యూ బోర్డు సభ్యులొకరు అధ్యక్షులుగాను రెండు అనధికార శాసనసభ్యులు గల ఒక విచారణ కమిటీని ప్రభుత్వమువారు నియమింపవలెను అను తీర్మానమును కొనివచ్చుటకు పి. వి. కృష్ణయ్య చౌదరిగారు నోటీసొసగిరి.

బహిరంగ లేఖలు

1

ఎ. కొండప్పగారు, బి.ఏ.,బి.యల్.,
—హిందూమత ధర్మాదాయముల బోర్డు అధ్యక్షులు—

అయ్యా,

తమరు యీనెల 10 వ తేదీన బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసునుండిబయలుదేరి తిరుపతి కొండలు, తిరుచానూరు, నారాయణవనం, పుత్తూరు, కార్వేటినగరం, కరింబేడు, ఉగ్గానగిరి, తిరుత్తణి, పెరుమంబేరి, తిరువలంగాడు, షోలింగూరు, చిత్తూరు, యాదమర్రి, తవణంపల్లి, పాకాల, వనమిక్కడ్ల, కోటమిచర్ల, వాయల్పాడు, తరిగొండ, మదనపల్లి, పుంగనూరు, పలమనేర్, వెంకటగిరి కోట, కంగుంది, రాబర్ట్సనుపేట, కుప్పం మొదలగు ప్రాంతాలలో సంచారంచేసి అక్టోబరు 21 తేదీకి మద్రాసు చేరెదరని ప్రకటింపబడియున్నది. తమ యీ సంచారం కారణం రానున్న జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు వారికి వ్యతిరేకంగా పనిచేయడానికని కొందరంటారు. మీరు కాదంటారా? బోర్డు అధ్యక్షపదవికి ఎవరెవరో ఆశిస్తే, బొబ్బిలి రాజాగారు తమకీపదవి ప్రసాదించినందుకు, పాపం యింతమాత్రమైన కృతజ్ఞత చూపకుంటే యెట్లావంటారా? అయితే ఒక విషయంమాత్రం జ్ఞాపకముంచుకోండి. చిత్తూరుజిల్లా ఓటరు లెవ్వరు మీ మాటలకు భ్రమిసే వారుకారు. అసెంబ్లీ ఎన్నికలలో చిత్తూరుజిల్లా ఓటరులు అనంతశయనం అయ్యంగారికి పుంఖానుపుంఖములుగ ఓట్లనిచ్చి కాంగ్రెసుయందు గల విశ్వాసమును చాటినది మరచిపోకండి. శాసనసభా త్రైఎలక్షనులో పి. ఆర్. రెడ్డిగారి ప్రత్యర్థిగ నిలుపుటకు మీ జస్టీసు పార్టీవారికి, సకల బలసంపన్నులగు జమీందారులకు తగు అభ్యర్థి దొరకక నెల 1కి [illegible] జీతనముగల అంజారు చిన రామయ్యగారిని నిలిపిన విషయం తమరు జ్ఞాపకముంచుకోండి. మీరు ఎంత ప్రచారముచేసినా లాభంలేదు ఓట్లు వచ్చినా రాకపోయినా బత్తామాత్రం పూర్తిగానే వస్తుందిలెండి.

—ఒక చిత్తూరు ఓటరు.

2

ఖా॥బ॥ యాహ్యాలి సాహెబుగారు,
ఎం. ఎ., బి. య్యస్., యం. యల్., సి.
—నెల్లూరు మునిసిపల్ ఛెర్మను

అయ్యా,

నెల్లూరు మునిసిపాలిటీకి కమీషనరు నియామకము పూర్వము రోడ్లు దినానికి ఒకసారి యైనను తృప్తికరంగా శుభ్రము చేయబడి, రోజుకొకపెంట ఆరోజు యెత్తివేయబడు చుండగా, కమీషనరు నియామకము తరువాత దినానికి రెండుమారులు శుభ్రముచేయబడి, రోజుకొంపెంట ఆదినము యెత్తి వేయబడుచున్నదనియు, బజారువీధి, సంతపేటలలో కొంతభాగము దినానికి 4 మారులు యిటుల జరుగుచుండుట మీకు తెలుసునా. కమీషనరు నియామకము పూర్వము యిటుల జరుగకుండుటకు మీ వుదాసీనత, పరిపాలనా లోపమే కారణమని ఒప్పుకుంటారా?

—ఒక ఓటరు.

3

గౌ॥ బొబ్బిలి రాజాగారు,
—మద్రాసు ప్రభుత్వ ప్రధానమంత్రి.

అయ్యా,

తమరొక్కరే ప్రచారంచేస్తే లాభంలేదని తెలుసుకొని గాబోలు, మిగత మంత్రులనుకూడా వెంటేసుకొని జస్టీసు ప్రచారానికి బయల్దేరారు. సరే బాగానేవుంది. మిమ్ములను జస్టీసు పార్టీవారు నాయకులుగా యెన్నుకొన్నందులకు మీరు పడేశ్రమకు (లాభంలేని) అభినందించాలసిందే. కాని ఒక్కమాట. "యింటగెల్చి రచ్చగెలవమన్నారు" పెద్దలు. 10—11—34 తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ సొంతదేసినా గోదావరి, విశాఖపట్నం జిల్లాల కాంగ్రెసు అభ్యర్థులు వి. వి. గిరిగారికి 18,921ఓట్లును, జస్టీసు అభ్యర్థియగు శ్రీ సీతారామరాజుగారికి 8810ఓట్లును వచ్చినాయిగదా. కాను ముందు తమ జమీనాలోనుండే రైతుల అసంతృప్తి తొలగించి సర్దుబాటు చేసుకొని తమరి జిల్లాలోగట్టిచేసుకొని తర్వాత రాష్ట్రమంతా ప్రచారంచేస్తేబాగు.

—ఒక గుంటూరుజిల్లా జస్టీసు అభిమాని.

4

వెంకటగిరి కుమార రాజాగారు,
—వెంకటగిరి.

అయ్యా,

తమ ఎస్టేటుకు యింజనీరు కావాలని 6 నెలల క్రిందప్రకటించి అనేకమంది దరఖాస్తులు పెట్టుకొనిరని తెలియుచున్నది. ఇంతవరకు నియామకముకాకపోవుటకు కారణమేమి? ఎస్టేటు యిరిగేషను పనులుపూర్తియై, యింజనీరు అవసరంలేదని తలచారా, లేక, యింజనీరు వుండికూడ పనులు చేయించజాలక పోయినందువలన వృధాగా జీతంఖర్చని నియామకం నిలిపివుంచారా?

—ఒక రైతు.

కాంగ్రెసు: మంత్రిపదవులు

కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరింపవలయునా, వలదాయనునది చాలాముఖ్యమయిన సమస్యగా నేర్పడినది. ఈసమస్యను గురించి అధ్యక్షుడు కాంగ్రెసు మహాసభలో తప్ప మరెచ్చటను పరిష్కరించుటకు వీలులేదనియు, దీనినిగురించి కాంగ్రెసు సంఘసభ్యులు యేలాటి అభిప్రాయాలు ప్రకటింపకూడదనియు నిర్ణయించెను. ఈనిషేధమును ఆక్షేపించుచు శార్దూలసింగుగారు కార్యసంఘ సభ్యతకు రాజీనామానిచ్చిరి. డాక్టరు ఖానుసాహెబు ఎం. ఎల్. ఏ గారు కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరింపకూడదనుచున్నారు. బీరారు కాంగ్రెసు సాంఘికవాద సమావేశమునకు అధ్యక్షతవహించిన అమృతరావు పటవర్ధన్ గారు, నూతన సంస్కరణ విధానమున మంత్రులకు నిజమైన కాంగ్రెసువారు ఉద్యోగాలను స్వీకరించకూడదని తెల్పిరి. అనేకులు స్వీకరించవలయునని అభిప్రాయము కలిగియున్నారు. 1936 మార్చినెలలో లక్నోయందు జరుగబోవు కాంగ్రెసు మహాసభలో చర్చించబడగల్గ సమస్యలలో యిదిచాల ముఖ్యముగనున్నది.

మిలిటరీ ట్రెయినింగు స్కూలు

మూంజీగారు స్థాపింప నుద్దేశించియున్న మిలిటరీ ట్రెయినింగు స్కూలునకు రు 1 లక్ష 25 వేలు నిచ్చునట్లు కొందరు వాగ్దానము చేసిరనియు, 75 వేలు వసూలైనయెడల మూంజీగారు స్కూలును జూలైనెలలో ప్రారంభము చేయవచ్చుననియు తెలియుచున్నది.

* * *

3 అణాలు రాట్నపుకూలి.

రాట్నముపై నూలు వడుకువారికి సగటున మూడణాలు కూలి యివ్వవలెనని అక్టోబరు 11 తేదీన వార్ధాలోజరుగు అఖిల భారత చరఖా సంఘసభలో మహాత్ముడొక తీర్మానమును ప్రతిపాదించును.

మైసూర్ సంస్థానము

గ్రామపునర్నిర్మాణ పనులు.

మైసూరు అసెంబ్లీయొక్క దసరాసమావేశమున దివానుగారగు సర్ మిర్జాయిస్మాయిల్ గారు మైసూరు స్థితిగతులను గురించి గంభీరోపన్యాసమొసంగిరి. అఖిలభారత సమాఖ్యయందు మైసూరు చేరుటకు సంతసము తెల్పిరి. కాని యేవరతులమీద చేరునో తెలుపలేదు. ఫెడరల్ ప్రభుత్వవిధానము సరిగా పనిచేయుటనిమిత్తమై ముందుగ గ్రామపునర్నిర్మాణము జరుగవలెననిరి. దేశముయొక్క ఆర్థికసంపదకంతకును గ్రామములోని రయితు మూలమనిరి.

గ్రామజీవితమునకొక నూతన జీవకళను కలుగజేయుటలో సంస్థానమువారు అప్రమత్తులై యుండలేదనిరి. 8 సం॥ క్రిందట సంస్థానములో గ్రామపంచాయతీచట్టము అమలు పరచబడినదనియు, అదివరకు 8868 గ్రామపంచాయతీలుండగా యిప్పుడు 11, 890 వున్నవనియు, గ్రామస్థులకు పానీయార్థమై బావులను త్రవ్వించుచు, వైద్యసౌకర్యాల నేర్పరచుచు, పాఠశాలల నెలకొల్పుచు గ్రామాభ్యుదయానికై పనిచేయుచున్నామనిరి.

గత 10 సం॥ లో 200 క్రొత్త చెర్వులు త్రవ్వింపబడెననియు 6800 పాతచెర్వులు మరమ్మతు చేయించ బడెననియు, ఇట్టిపనులవలన ప్రతిఫలం ప్రభుత్వానికి రాకపోయినను ప్రజలు సుభిక్షంగా నుండుటవల్ల యితర విధములుగానైనను ప్రభుత్వానికి ప్రజలవలన లాభము కలుగగలదనిరి. కొన్ని గ్రామములలో విద్యుచ్ఛక్తిని చౌకరేట్లకు సప్లయిచేసి, పంపు యింజనులను యేర్పరచి ఫలవృక్షముతోటలు వృద్ధిచేయ బడుచున్నవనియు సంస్థానంలో యిటువంటివి 450 చోట్ల గలవనియు తెల్పిరి.

1935 జూన్ 30 తేదీతో అంత్యమగు సంవత్సరములో 1261 బావులు గ్రామవాసులకు నీటి సౌకర్యము కొఱకై త్రవ్వబడెనని తెల్పిరి. గ్రామముల కొక నూతన జీవకళను కలుగజేయు నిమిత్తమై గ్రామవాసుల చేతిపనులను గృహ పరిశ్రమలను ఉద్ధరించవలెననియు, కొన్ని సంవత్సరముల వరకును నొకదీక్షగా నవష్టింప బడవలసిన కార్యవిధానములు తయారు చేయబడుచున్నవనియు నుడివిరి. సంస్థానములో ఇప్పుడు 6 ఫ్యాక్టరీలు కలవనియు, పట్టుదారమును తయారుచేయు విషయమై ప్రత్యేక మొక వ్యవహారమండలి కలదనియు, పట్టువస్త్రముల వ్యాపారంలో విదేశపోటీకి ఎదురొడ్డి నిలుచుటకై విశ్వప్రయత్నములు చేయబడుచున్నవనియు తెల్పిరి.

ఒక రోజుకు 1400 టన్నుల చెరకు గడనుండి పానకము తీయబడు చున్నదనియు, నిరుడు కాక అంతకు 5700 టన్నుల చక్కెర తయారు కాగా, ఈసంవత్సరము 13000 టన్నుల తయారైనదనియు చెప్పిరి. పొగాకు పరిశ్రమ అభివృద్ధి చేయుటకు 800 ఎకరముల భూమిలో పొగాకు తోటలను వేసిరనిరి. కరువు పట్టుటచే రైతులు తమ పశువులను ప్రభుత్వమువారి అడవులలో మేపుకొనుటకు అనుమతి యియ్యబడెననిరి. 282 వైద్యశాల లున్నవని తెల్పిరి. పారిశ్రామిక శాఖ సిమెంటు, కాగితము, గంధకద్రుతి, మున్నగు వానిని తయారు చేయుటకు విధానములు ఆలోచింప బడు చున్నటుల తెలుపబడినది. మంచిగంధము, దంతము పరిశ్రమలు మంచిస్థితియందున్నవి. దక్షిణదేశమునకే గాక, యావద్భారతావనియందును ప్రధానములగు ఏకొద్ది ప్రధాన సంస్థానములలో మైసూరు సంస్థానము నొకదానిగ పరిగణింపవచ్చును. ఈ సంస్థానపు ప్రభుత్వ ప్రయోగ కార్యములు యితర సంస్థానములకు మార్గదర్శకములుగ నున్నవి,

రషియా విజృంభణము.

ప్రపంచాన్నంతా వుజ్జూతలూగించగల విమానబలము కల్గివుండుట.

రష్యాదేశం విమాన పరిశ్రమలో గొప్పఅభివృద్ధి చెంది నేటికి ప్రపంచమంతటికిని అగ్రస్థానము వహించి, ఇతర దేశాలవారికన్న ఎక్కువ విమాన బలమును కల్గియున్నది. ప్రపంచయుద్ధము తటస్థించినచో, అందు రష్యాదేశము తన అపారమైన విమాన బలమువలన ప్రాముఖ్యత వహింపగలదు.

కనీసము 3200 మొదటి రకపు విమానములు యేక్షణమునైనను బయలుదేరుటకు సిద్ధముగ నున్నవి. ఇవిగాక 1100 రెండవ రకపు విమానములుగలవు.

రెండవ అయిదు సంవత్సరముల ప్రణాళిక పూర్తియగునప్పటికి 1937 సంవత్సరమునకు 5000 విమానములు వుండగలవు. 1931 లో నుండిన విమానముల సంఖ్యకన్న నేడు 100 కి 330 రెట్లు అధికమైనవి. 10,000 మంది విమానములు నడుపువారు గలరు. రష్యాదేశపు విమానబలమును గూర్చి బ్రిటను అండ్ సెక్రెటరి ఆఫ్ స్టేటు గారగు సర్ ఫిలిఫ్ సాసూన్ గారు చెప్పుచు 1935 సం॥ జనవరి 1 తేది నాటికి బాంబులువేయు విమానములు 1500 లను రష్యాకల్గి యుండెనని తెల్పిరి.

కొలది కాలములో వీటి సంఖ్య 10 వేలు కావచ్చును. అన్ని దేశాలవారికి భీతావహము కలుగ చేయవచ్చును. ఈ పరిశ్రమకు కావలసిన వస్తుసముదాయమంతయు రష్యాదేశమందు సమృద్ధిగా నున్నది. విమానములను గురించి శిక్షణ గరపుటకు 60 విద్యాలయములు గలవు. ఇందు 180 లక్షల మంది సభ్యులుగలరు. ప్రతి సంవత్సరము అనేక వేలు తర్ఫీదు చేయబడుచున్నారు. ఎంతటి గొప్ప సంగ్రామము వచ్చినను కావలసినంతమంది విమానములు నడుపువారు తదితరులుగలరు.

రష్యా విమానములు యితరదేశాల వాటికంటే శ్రేష్టతయందు వెనుకబడినవిగావున రష్యావారు యితరదేశాలకుపోయి, అచ్చట నేర్చుకొని, ఆ పద్ధతుల ననుసరించే తయారు చేయబడినవి.

జపాను దేశంలో పరిశ్రమలకు ముఖ్య ప్రదేశాలు, సైన్యంవుండు తావులమీదికి రావడానికై సిద్ధంగా బాంబు వేయు గొప్పవిమానాలు రష్యావారివి మూడునాలుగు వందలు సిద్ధంగావున్నవి. మంచూరియా చుట్టుప్రక్కల అయిదారువందల విమానములుజపానువారికి భీతిగొల్పుచున్నవి.

రష్యావారి విజృంభణవలన ఇండియా నార్తవెస్టు ఫ్రాంటియరు, పర్షియా గల్ఫ్, ఇరాకు ప్రదేశాల్లోనుండు బ్రిటిషు రాజ్యాలకు అపాయం కలుగవచ్చు. పర్షియా, టర్కీ దేశములతో స్నేహితంచేసుకొని, ఆ దేశాలగుండావచ్చి ఇరాకుయందు బ్రిటిషువారి చమురు గనులను నాశనముచేసి, సూయజు కాలువయందు రష్యా అడ్డుతగులగలదు.

ఈ ఉపద్రవాన్ని తప్పించుకొనడానికి బ్రిటిషువారు బాగ్దాదు దగ్గర డిబ్బన్ యందు బలీయమైన విమానదళ మొకదానిని పెట్టియున్నారు. కాని రష్యా విజృంభణవలన మునుపటివలె యూరపుదేశమునుండి ఇండియాకు సముద్రంమీదగాని విమానముల ద్వారాగాని సురక్షితంగా వచ్చేపరిస్థితులు మారిపోవచ్చును.

ప్రపంచాన్నంతా విమానాలద్వారా వుజ్జూతలూగించి, తారుమారు చేయశక్తి రష్యాదేశానికి కలదు.

భారత శాసనసభ.

సివిల్ ప్రొసీజరు కోడు సవరణబిల్లు.

ఋణస్థులకై చెరసాలలో నుంచుట రద్దుచేయుట

ఆచార్య రంగాగారి గంభీరోపన్యాసము.

కర్షకుల కష్టములను ప్రభుత్వమువారు తొలగింపవలెనని కోరుట.

(గత సంచిక తరువాయి.)

ప్రస్తుతము ఆర్థిక దురవస్థయందు చిక్కుబాటులు తీవ్రములగు కర్షకులయొక్క భూములు వర్తక వ్యాపారులును, పెట్టుబడిదారులు నగువారు లాగివేసిరి. ఇటువంటి గడ్డుకాలమందు రాష్ట్రీయ గవర్నమెంటువారుగాని, ఇండియా గవర్నమెంటువారుగాని తగుచర్యలు తీసుకొనరైరి. ఇండియా గవర్నమెంటువారు దేశమునందలి ప్రజలు వారివర్గములను గమనించుచుండుటకును, అసెంబ్లీయందలి ప్రశ్న పరంపరలనుండి వారు తప్పించుకొనుటకును, రాష్ట్రీయ గవర్నమెంటుల సభ్యులతో వాదించి ఒక ఆర్థికవిచారణ సభనుజరిపి, వీరి బాధ్యతను రాష్ట్రీయుల తలపైనిడి విముక్తులైరి. రాష్ట్రీయులవారు తదానుసారము ఏమి చేయగలిగిరి? పంజాబునందు కర్షకాను కూలములకు కొన్ని చట్టములు చేయబడినవి. ఉన్నతోత్సాహముతో వాటిని శ్రద్ధతో ఆచరణలో పెట్టినయెడల, కొంతవరకు చేకూరగలదని చెప్పవచ్చును. మధ్య పరగణాలయందును, సంయుక్త పరగణాలయందునుకూడ కొన్ని ప్రయత్నములు జరిగినవికాని యితర రాష్ట్రములయందు రైతులయొక్క ఆర్థికదురవస్థను గురించి విచారణలు సలుపుటకును, నివారణోపాయములు వారయుటకును కృషి సలుపబడుచున్నదేకాని చట్టరూపముగ నేదియు జరుగలేదు. ఇంతవరకింది యేమియు జరుగలేదు. ఇక జరుగునని నూహించుటకుకూడ నవకాశములు కనబడవు. ఈ రాష్ట్రములన్నిటియందును పెట్టుబడిదారులుగా నుండు ధనవంతులును, వారిపలుకుబడి సాధారణముగాగొని శాసనసభల నలంకరించిన వారియొక్క పలుకుబడియు శాసనసభలందు సంపూర్ణముగా నుండు కారణముచే, వారివారి హక్కుభుక్తములకు భంగము వాటిల్లచేయు చట్టములగాని, కర్షక బృందమునకు సౌకర్యముల చేకూర్చ దలపెట్టు బిల్లులుగాని చట్టములుగాజేయ సమ్మతింపరు. సంయుక్త పరగణాలయందును కర్షకుల దురవస్థ నివారించుటకు శాసనముగావించబడినట్లుగా యితర రాష్ట్రములయందును కూడ చేద్దైన చేసినయెడల రాష్ట్రీయ గవర్నమెంటువారు అవసరమని అనుమతించిన రాజీసంఘముల నెలకొల్పి, వాటిద్వారా కార్యము చక్కబెట్టుకొనవలసియున్నది. మధ్యపరగణాల ప్రభుత్వమువారు అవసరమగు రాజీసంఘముల యేర్పాటు చేయుటకు ప్రస్తుతము ధనవసతిలేదని మిన్నకుండిరి. కావున దుర్భరకష్టములపాలై యుండిన కర్షకబృందము త్వరలో వారిని కష్టములనుండి విముక్తులుగా జేయవలసినదిగా ప్రార్థించుటకు ప్రభుత్వ భవనమునకు ప్రయాణము చేయవలసి వచ్చెను. రాజీసంఘముల యొక్క పని పూర్తిగా కర్షకులయొక్క అప్పులను త్రోసివేయుట కాదు. పెట్టుబడిదారులకు ఋణస్థులకును మధ్య రాజీ పరిష్కారములు కుదిర్చి, అప్పులపాలైయుండిన కర్షకజాతి నశింపకుండా జేయుటకై నుద్దేశింపబడినది. ఇక్కార్యమును నెరవేర్చుటకు మధ్యపరగణాల ప్రభుత్వమునకు ధనములేని కారణముచేత ఇండియా గవర్నమెంటుగారి గ్రామాభివృద్ధికై యిచ్చిన కోటిరూపాయలలో తమ రాష్ట్రమునకి యివ్వబడిన భాగంలో కొంత రాజీసంఘముల యేర్పాటున కగు వ్యయమునకు వుపయోగించుకొనుటకు అనుమతిపొంది నాలుగు సంఘముల మాత్రమే సత్వరముగ యేర్పాటుచేయగల్గిరి. ఈ ప్రకారము చేసినయెడల యీ రాష్ట్రమందలి కర్షకులందరు చట్టమువలని కలుగు మేళ్ళను పొందుటకెన్ని సంవత్సరములు పట్టునో నూహింపవలసినది కాదు. ఎక్కువ అభివృద్ధిచెందిన మధ్య పరగణాలయందేమి, వానితో యించుమించు సమానముగానుండు సంయుక్త పరగణాలు, పంజాబునందును, కర్షకులనేక కష్టములలో జిక్కి, దారితెన్నుగానక పరితపించుచుండ వెనుకబడియుండు మదరాసు రాజధానివంటి రాష్ట్రములందు కర్షకులస్థితి వేరుగ చెప్ప నవసరముండదు. మదరాసు ప్రభుత్వ రివిన్యూబోర్డు తన జీవితకాలములో కర్షకులయొక్క ఆర్థిక దుర్భరావస్థను జూచి చాల విశాలభావములతో వారి నాదరించు పాపమున కొడిగట్టుకొనినదని చెప్పుటలో నాశ్చర్యమేమియులేదు. ప్రతి మండలమందును, యించుమించైన పాపభీతిలేక భూమిసిస్తులను హెచ్చించుచున్నది. మదరాసు రివిన్యూబోర్డు ఇప్పుడు గుంటూరు మండలములో శిస్తులుహెచ్చుచేయుటయే పనులు చురుకుగా జరిగించుచుండుటయేగాక, మరిరెండు మండలములందు రీ సెటిల్ మెంటు ప్రారంభించినారు. వ్యవసాయదారుల యిబ్బందులను తొలగించుటకును, ఆర్థికమాంద్యమును దురవస్థను తొలగించుటకును మద్రాసు ప్రభుత్వమువారును, యితర రాష్ట్రీయ ప్రభుత్వములును తీవ్రమగు చర్య నవలంబించవలసిన యీ తరుణములో, కర్షకులపైనను, పనివారలపైనను క్రొత్తపన్నులను విధించుట న్యాయమా? క్రొత్తపన్నులను కర్షకుల నెత్తినవైచినది మద్రాసు ప్రభుత్వము, రాష్ట్రీయ ప్రభుత్వములే కాదు, సెంట్రలు గవర్నమెంటువారుగూడ క్రొత్తపన్నులను నెత్తిన వైచిరి.

గత 12 సం॥ లోగాని, లేక గత 5 సం॥ లోగాని భారతప్రభుత్వమువారిచే కర్షకులపైన, కూలీలపైన ఎన్నికోట్లరూపాయల పన్ను విధించబడినదో చూచుడు. ఇటీవల ఆర్థికసభ్యుడు బొంబాయికి వెళ్లి ధనవంతులను, వ్యాపారస్థులను రాజీపరచ కోరెను. వారికి అనేకఆశలు కల్పించెను. మరు సంవత్సరపు బడ్జెటునందు మిగులువుండినయెడల, యిన్ కంటాక్సు సర్ ఛార్జి తొలగింపబడునని గట్టినమ్మకము కలుగజేసెను. తానును, తనపూర్వీకులును కష్టజీవులపై విధించిన పన్నుభారమును గురించి తలంపడు. మొట్టమొదట గొప్పవర్తక వ్యాపారస్థులు, ధనవంతులు, వ్యాపారస్థులను గురించి ఆలోచించును.

అనంతశయనం అయ్యంగారిచేతను, నాచేతను, ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనలు బిల్లునందు చేర్చవలయునని కోరుచున్నాను. క్షేమములను తెచ్చుకొనువారు, పరిశ్రమలోని పనివారలతో సమానముగ కష్టజీవులను చూడవలెననియు, ఋణస్థులను జైలుశిక్షపద్ధతి చట్టములోనుండి తొలగించవలెననియు కోరుచున్నాను.

ఎదుటిపక్షమువారిలో కొందరు యిటువంటి నిరపాయమగు బిల్లునుగూడ ఎదుర్కొని నాకు చాలవిచారము కలుగజేసిరి. ఈసభయందు కర్షకులపక్షము వహించి మాట్లాడువారు కొందరుండియెడల యీబిల్లును ఎదిరించి యుండెడివారు. ఋణస్థులు జైలునకు వెళ్లించు పాతకాలపు పద్ధతి లేని బిల్లును ఆమోదించుచున్నాను.

ఈదేశమందు ఎన్నికలలో ప్రచారము చేయునపుడు ఆర్థికసంబంధమయిన ప్రణాళికలపై ఓటర్లను ఆకర్షించువారు యితరులు రాజకీయ ప్రణాళికలపై ప్రచారముచేసి, ఓట్లు సంపాదించుకొని అందుచేత నెరవేర్చుటకుంటాపథంగా, ప్రజలు బిల్లునకు విముఖులగ నుండుననియు, వారికిసదుపాయములుగల మరొకబిల్లును కోరుదురనియు, వారితరపున చెప్పుటకు వీలులేకున్నది. బిల్లును సెలక్టుకమిటీకి పంపకోరుచున్నాను. ఈరెండు ప్రతిపాదనలు బిల్లునందు హోమ్ మెంబరుగారు చేర్చి కష్టజీవులకు సహాయము చేసెదరని ఆశించుచున్నాను.

హోంమెంబరుగారు అధికార రీత్యాగావించిన ఆక్షేపణలవలన ఎదిరిపార్టీవారి దురాలోచనకు పాత్రులైరి. ఈయుక్తోయ సవరణలను యీబిల్లునందు గావించినయెడల, కష్టజీవులలో కొందరైనను వారికి కలుగజేయబడిన స్వాతంత్ర్యమునకు అభినందించెదరు.

జిల్లాబోర్డుల ఎన్నికలు

చిత్తూరు, అనంతపురం, బళ్ళారి, కర్నూలు, పశ్చిమ గోదావరి, తిరుచునాపల్లి, తిన్నవెల్లి జిల్లా బోర్డుల ఎన్నికల తేదుల వివరాలు,—

నామినేషనులు చేరవలసిన తేది		12—10—35
నామినేషనుల స్క్రూటినీ		14—10—35
నామినేషనులు క్రమముగా నున్నట్లు ప్రకటన		15—10—35
ఓట్లు పోలింగు	...	28—10—35
లెక్కించు తేది	...	29—10—35

గుంటూరులో స్వదేశీ సిగరెట్ల కంపెని

గుంటూరునందు హిందూస్థాన్ టొబాకో కంపెనీతో సిగరెట్లు తయారుచేయుటకు 5 లక్షల మూలధనముతో ప్రారంభించుటకును శ్రీయుతులు మాక్లేటి శ్రీశైలం, పావశాలు కంపెనివారు మానేజింగు డైరెక్టర్లుగను రిజిస్టరు చేయబడినది.

మంటలార్పే బాంబులు.

మంటలార్పే బాంబులు లండనులో క్రొత్తగ కనిపెట్టబడినవి. తగులబడిన భవనములపై యీ బాంబులను వేసిన క్రిమి అందుండి గ్యాసు బయలుదేరి మంటల నార్పివేయును.

మ ద నా మృ త ము.

సమస్త శుక్రదోషముల నివారించి మంచిబలమును, ఉత్సాహమును, వీర్యవృద్ధిని గల్గించును.
డబ్బీ వెల రు. 1—4—0 మాత్రం. 2 డబ్బీలు చాలును.

బ్రాహ్మీ ఆమలక తైలము:— మానసిక, శిరోవ్యాధుల నశింపజేసి నేత్రములకు మిక్కిలి హితమును, బుద్ధికి చురుకుదనమును ప్రసాదించును.
4 ఔన్సుల సీసా రు. 0—12—0 మాత్రం. వెటలాగు ఉచితము.

ప్రజామిత్ర ఆయుర్వేద ఫార్మసి,
చందోలూరు, దుడుకూరుపోస్టు, గుంటూరు

నేషనల్ ఇండియల్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

ఈ కంపెనీవారి "ఆటోమాటిక్ ప్రొటెక్షన్" సిస్టము వలన లాప్సుకాబడిన అనేక పాలసీలవలన లాభమును భీమాచేసిన పార్టీగాని లేక అతని కుటుంబస్థులుగాని పొందియున్నారు.

లాప్సుఅయిన పాలసీలలో 1934 లో చెల్లించిన మరణ క్లెయిములు
(ఆటోమాటిక్ పద్ధతివలన రక్షించబడినవి)

పాలసీ నెంబరు.	భీమాచేయబడిన పార్టీ.	అడ్రసు	మరణించిన తేది.	ప్రీమియం కట్టకుండ నిలిచిన తేది
16932 W	సీతారామ గణేష్ అరల్ కర్	పోస్టుమేకా పోస్టా ఫీసు, మాపరసోనా	22-4-31	30-8-30.
4897	టి. ఎ. అర్జునరాజ్	రాజపాలయం రామ్నాడు జిల్లా	23-1-33	18-7-29.
10555 M.E.	యం. ఎ. దుర్ టాక్ కట్	టీచరు, కొత్త ఇంగ్లీషుబడి ఆగ్రాజిల్లా రత్నగిరి.	18-9-33	15-8-31
624 M.E.	బి. స్వామాచార్	జేహాంగ పేట ఆసఫ్ జిల్లా గోయంబత్తూరు	29-1-34	14-1-31
5632 W.L.	యు. శాస్త్రినాడి	కాజి బిల్డింగు, గోవా బరూగాంపు, బాంబే నెం. 1.	14-2-34	14-1-32

1011 సుల్తానుబజారు, హైదరాబాదు.

టి. వి. రాఘవయ్య,
సెక్రటరీ.

మద్రాసు రాజధాని (స్వదేశీ సంస్థానములచేత)
884, తంబుశెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు.

సివిలు ప్రొసీజరు చట్టము నకు సవరణ.

అసెంబ్లీ రైతుపార్టీ తీర్మానము

ఇండియా ప్రభుత్వమువారికి
ఎన్. జి. రంగాగారి లేఖ

అసెంబ్లీలో రైతు పార్టీ కార్యదర్శి యగు ప్రొఫెసరు ఎన్. జి. రంగాగారు ఇండియా గవర్నమెంటు హోముమెంబరుకు, లా మెంబరుకు, యీ క్రింది లేఖ పంపిరి:—

"సివిలు ప్రొసీజరు కోడ్డు(సెక్షను 60) సవరణబిల్లు సందర్భమున నేను మిమ్ము నిన్నటిరోజున సందర్శించిన తరువాత యిప్పుడు అసెంబ్లీలో అన్ని పార్టీలకు 36 గురు సభ్యులతో కూడిన రైతు పార్టీచే నేకగ్రీవముగ నామోదింపబడిన ఈ క్రిందితీర్మానమును మీకు పంపుచున్నాను:—

"సివిలు డిక్రీలను అమలుపరుచుటలో అస్తిజప్తివిషయమున, వేతనోద్యోగులకు సంరక్షణమొసగబడిన రీతిగనే రయితులకును సంరక్షణముకొరకు, యే రయితుయొక్కగాని (అలేదుమద్రాసు, లేక పంజాబు, లేక మధ్యరాష్ట్రములు, లేక బొంబాయి రాష్ట్రముయొక్క రయితువారీ పట్టాదారుడైననుసరే లేక పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్రము, లేక వంగ రాష్ట్రము లేక సంయుక్త రాష్ట్రములయొక్క భూమిని సాగుచేయు హక్కుపొందిన రయితైనను సరే) పల్లపుభూమిలో కనీసము అయిను యెకరములను, లేక మెరక భూమిలో కనీసము పదియెకరములను జప్తుకు లోబడకుండ చేయుటకు సివిలు ప్రొసీజరు చట్టము 1908 (సెక్షను 60) సవరింపబడవలెనని అసెంబ్లీ రైతు పార్టీ కోరుచున్నది."

ప్రస్తుత చట్టము క్రింద నొకరయితు యొక్క యితర అస్తులేగాక, భూమియొక్క పత్తుకూడ జప్తు చేయబడవచ్చునుగాని యొక వేతనోద్యోగియొక్క నెల జీతములో రూ 40 వరకు జప్తుకు లోబడకుండ చేయబడినది. ఇప్పుడు మారు ప్రవేశపెట్టిన సవరణ బిల్లులో ఉద్యోగుల వేతన లందు రూ100 వరకు జప్తుకు లోబడకుండ చేయదలచిరి. కాని రైతులకు మాత్రమెట్టి సహాయమును చేయదలంపరైరి. వేతనములను భరించుచున్న యుద్యోగుల కంటెను రైతుజనులు అన్ని విధముల చాల హీనస్థితి యందున్నారు. ఋణభారముచే కృంగియున్నారు. ఇంకను అప్పుల పాలగుచునే యున్నారు వీరిని రక్షించుట కొరకు శాసనము చాల అవసరమై యున్నది. వీరికంటె నెక్కువ తెలివిగలవారు, భక్తిపరులు అగు ఋణదాతల కెక్కువ సంరక్షణ మొసగబడినది. రైతులను సాహుకార్ల నుండి రక్షించుట కొరకు శాసనము అవసరమని కేంద్ర బ్యాంకింగు విచారణ సంఘము రాష్ట్రీయ బ్యాంకింగు విచారణ సంఘములు, మరియు, వ్యవసాయ రాయల్ కమీషను వారులు, నొక్కి చెప్పియున్నారు. రైతుల ఋణగ్రస్థత గూర్చి విచారణ గావించిన అధికారులందరును, పంజాబులో ఐ సి. ఎస్. ఆఫీసరు హార్లింగు మొదలు మద్రాసులో ఐ. సి. యస్. ఆఫీసరు సత్యనాధను గారి వరకును, ప్రతిఆఫీసరుకూడ రయితుల యొక్క నిస్సహాయ స్థితిచూచి విచారపడిరి. రైతులు సులభముగ అప్పుచేయుటకు వీలులేకుండ, వారి మేలుకొరకే చేయబడిన యేర్పాటు యొకరికిని విచారము కలిగింపదు.

భూమి అభివృద్ధి చట్టము, వ్యవసాయ దార్ల చట్టములక్రింద ప్రభుత్వమువారి చ్చెడి "తక్కాలి" ఋణములు యెప్పటి కప్పుడు వాయిదాలుగ భూమిసిస్తు వసూళ్లక్రింద రాబట్టు కొనబడుచుండును. గనుక, యీ ఋణములు యెల్లప్పుడు లభించుచునే యుండును. రయితులు సాహుకార్లనుండి సులభముగ ఋణము చేయుటకు వీలుగ నున్నందున, యీ "తక్కాలి ఋణములు" వీలగు నంతయు ప్రయోగింప బడలేదనియే యింతవరకు రైతు శ్రేయము గోరుచున్న ప్రతివారును, బ్యాంకింగు విచారణ సంఘములును, వ్యవసాయరాయల్ కమీషను వారును కూడ ఫిర్యాదు చేసియున్నారు. కొద్దికాలములోపున తీర్చి వేయబడు ఋణముల నిచ్చుటకు రిజర్వుబ్యాంకులను, ఉండనేయున్నవి. గనుక రయితులు తమ వ్యవసాయపు ఖర్చులకు కావలసిన ఋణములను సంపాదించుటకు కష్టముండదు.

ఇప్పుడు సూచింపబడిన సవరణ ప్రస్తుత యే రాష్ట్రీయచట్టమునకైనను విరుద్ధముగ నుండునని నేను తలంపను. పంజాబు మధ్యరాష్ట్రములు, సంయుక్తరాష్ట్రములు యొక్క ఋణవిమోచన శాసనమైనను రైతు ఋణములు తీర్చబడుటకు, వారి భూముల నన్నిటిని పరాధీనము చేయుటకుద్దేశింపబడలేదు. రైతులు ఋణములు తీర్చబడుటకు నిర్ణయింపబడు యెట్టి వాయిదాలయినను చెల్లింపబడుటకుగాని లేక రయితులు తమంతటతామే తమభూమిని పరాధీనముచేయుటకుగాని ప్రస్తుతసవరణ యేవిధముగను అటంకపడదు.

ఈసవరణ విషయమున మీరు యీ మూడు నెలలలో రాష్ట్రీయ ప్రభుత్వములనుండి అభిప్రాయములను తెలసికొని తగురీతిని సవరణ తయారుచేసి, రాబోవు సమావేశను సరికి సిద్ధపరుచుట కింకను అవకాశమున్నది. అప్పుడు సెలక్టుకమిటీ మాత్రమే సమావేశమగును. సెలక్టు కమిటీ సభ్యులు కొందరు యీసవరణను అంగీకరించియున్నారు. కాబట్టి, మీరు మీ రాష్ట్రీయ ప్రభుత్వముల యొక్కయు, యితర అధికారులయొక్కయు, అభిప్రాయములను తెలిసికొని, నిస్సహాయులైయున్న లక్షలకొలది రైతు జనులకు సహాయపడునట్టి సవరణయొకటి ప్రవేశపెట్టుటకు ప్రయత్నింతురు గాక యని కోరుచున్నానన్నాను.

చల్లిసంహారిణి

చల్దులు, కీళ్లకొప్పులు, గజేరియా ధనరంధ్రములు (బాటీలు) సుఖవ్యాధులు తప్పక గుణమిచ్చును. ఇంజక్షన్ అవసరము.

40 రోజుల మందు రు 5—0—0
20 రోజుల మందు రు 3—0—0

టి. వేణుగోపాలయ్య,
సెల్లూరు ఏజెంటు:—
టి. నారాయణరావు,
ట్రంకురోడ్డు సెల్లూరు.

అత్యాశ్చర్యకుష్ఠురోగ నిర్మూలిని. (రిజిష్టర్డు)

గురియు లేదని బుజువు చేయువారికి రు 1000లు బహుమానము. 20 వ శతాబ్దము యొక్క ఔత్తరింత. 18 రకముల కుష్టులు, బొల్లి సర్వ చర్మవ్యాధులు, యేస్థితిలో ఎంత కాలమునుండి బట్టించియున్నను గ్యారంటుగా బాగుచేయుదుము. వేలకొలది రోగులు బాగుపడిరి. డాక్టర్ల కుష్టులపాలిటి కల్పతరువని సర్టిఫై చేయుచున్నారు.

డాక్టరు వి.యన్. శేషన్ యమ్.బి.హెచ్.,యమ్.డి. చర్మరోగ చికిత్సా నిపుణులు, సేలం, యీ క్రిందివిధముగా వ్రాయుచున్నారు

"లక్ష్మీ అండు కంపెనీవారి ఆశ్చర్యకర్య కుష్టురోగ నిర్మూలిని అను ఔషధము నా కుష్టురోగులకు వాడితిని. 80 దినములలో అద్భుతమగు గుణమిచ్చినది. ఆ మందువలన కుష్టరోగము పోయినపిమ్మట రోగి రక్తము పరీక్షచేయగా కుష్టు క్రియలేమియులేవు లక్ష్మీఅండు కంపెనీవారి మరియు యిప్పటికాలపు మందులన్నిటిలోకి మిన్నయని సర్టిఫై చున్నాను."

పూర్తి వివరములకును, మా కేట్లాగునకును యీ దిగువ అడ్రసుకు వ్రాయుడు.

లక్ష్మీ అండు కంపెని, (రిజిష్టర్డు)
కుష్టుఅండ్ సుఖరోగచికిత్సానిపుణులు.
వాల్తేరు.ఆర్.యస్ పోష్టు.


నెల్లూరు జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్‌వారి ప్రకటన.

షిక్కెడ్ డిపాజిటు తీసుకొనెదము. సంవత్సరమునకు 100-కి రు 3 లు వడ్డీ ప్రకృతము వక సంవత్సరపు డిపాజిట్లు గైకొనెదము. ఇతరవివరములు మాయొద్ద కనుగొనవచ్చును.

కో ఆపరేటివ్ బ్యాంకు కార్యాలయము,
ట్రంకు రోడ్డు, సెల్లూరు.
28—6—35

కె. కృష్ణారావు,
కార్యదర్శి.

1935 ఫోర్డు V. 8 కారులు, ట్రక్కులు.



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో పరుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

నెల్లూరు ఏజెంట్లు:—ఎ. రాఘవయ్య అండ్ సన్స్,
ట్రంకు రోడ్డు, సెల్లూరు.

గంజాం జిల్లా రయితుల సభ

ఎం. ఆర్. పట్నాయికుగారి ఎస్టేటు సవరణ చట్టమును బలపరచుట.

గంజాంజమీందారీ రయితులసభ నిన్నను పారిపురంలో నిష్టల సోమయాజులు, అడ్వకేటు గారి అధ్యక్షతను జరిగెను. జిల్లాలో అన్ని ప్రాంతములనుండి, ముఖ్యముగ ధారాకోట, కల్లికోట చెక్కులి, మందసా, తిర్ల మున్నగు జమీందారీలనుండి, ప్రతినిధులు వచ్చియుండిరి. పారిపురం గ్రామం మందసా సంస్థానమున గలదు.

దాసుగారి ప్రారంభోపన్యాసము.

విశ్వనాథదాసు, బి. ఏ. బి. ఎల్. గారు మదరాసు జమీందారీ రయితుల సంఘ కార్యదర్శి సభా ప్రారంభోపన్యాసము నొసంగిరి. మదరాసు ఎస్టేటులాండు ఆక్టు సవరణబిల్లు, ఎం. ఆర్. పట్నాయికు గారు ప్రవేశపెట్టినదానిని బలపరచిరి. మదరాసు శాసనసభలో ఆగష్టు 8 వ తేదీన యీబిల్లుపై చర్చ జరిగినపుడు ప్రభుత్వమువారు, ప్రతికూలముగ నుండుట జూడ ఆశ్చర్యము గొల్పుచున్నది. పర్మనెంటు సెటిల్‌మెంటు నిబంధనల ప్రకారము, జమీందారులకు సంస్థానములపై ప్రాప్రయిటరీ అధికార మొసంగునపుడు, రయితుల రక్షించవలసిన బాధ్యతను సూచించు షరతులు కొన్ని విధించబడినవి. షరతుల ప్రకారము జమీందారులు రయితుల సంరక్షణ బాధ్యత నిర్వహించునట్లు ప్రభుత్వమువారు జాగ్రత్తగా చూచుటకు అధికారము గలదు. అందు కనుకూలమగు చట్టములు చేయవచ్చును. ఈ బాధ్యతయిపు డెంతవరకు నెరవేరినదో ప్రజలు చూడవలసి యున్నది. శాసనసభయందు జమీందారులును, ప్రభుత్వమువారు గూడ యీ సందర్భమున మౌనము వహించిరి.

ప్రభుత్వమువారు పట్నాయికు గారి చట్టమును ఎదిరించిరి. చట్టము సరిగ వ్రాయబడ లేదనిరి. చట్టమును సరిగ వ్రాయుటకు ప్రభుత్వోద్యోగులు నియమింపబడిరి కదా! వారేమి చేయుచున్నారు. పైగా, సెలెక్టు కమిటీవారు, విచారించునపుడు, బిల్లు మూల సూత్రమును విడిచిపెట్టకుండ ఎన్ని మార్పులైన చేయవచ్చును. వారేల దాని సవరింపరాదు. రాష్ట్రీయునందు కొన్ని జమీందారులకే యీ చట్టము వర్తించునని రివిన్యూ సభ్యుడనెను. ఇది వారి అజ్ఞానమును తెలుపుచున్నది. ప్రతి జిల్లా యందును నగదు శిస్తు చెల్లించు భాగములు గలవని జిల్లా కలక్టరుల నివేదికల వలన తెలియగలదు. ఈ బిల్లునందుగల సూత్రము అనగా ధరలు తగ్గినందున దానికి తగినట్లుగ శిస్తుగూడ తగ్గింపవలెనను సిద్ధాంతము జమీనురయితుల విషయమున అంగీకరించినచో రయిత్వారీ భూములకుగూడ వర్తింపచేయ వలసియుండునని, రివిన్యూసభ్యుడు రెండవ ఆక్షేపణ దెలిపెను. అట్లు చేసిన యెవ్వరును ఆక్షేపించరుగాని రయిత్వారీ భూముల రయితులకును, జమీందారీ రయితులకును యేవిషయమునందు సామ్యముగపడదు. వారి పరిస్థితులు వేరు. సౌకర్యము లొసంగు విషయమున గాకున్నను, నిరాకరించు విషయమును ప్రభుత్వమువారు మనలను రయిత్వారీ పట్టాదారులతో పోల్చుచుందురు. ప్రభుత్వ భూములందు మొత్తము పంటలో ఎనిమిదవభాగము శిస్తుగ గైకొనుచుందురు. జమీందారీలలో సగమువంతు కొన్నింటిలో 55 o/o లేక 60 o/o వంతుగూడ శిస్తు వసూలుచేయుచుందురు. రయిత్వారీ రయితులకు నీటిసదుపాయములు, మరమ్మతులు అనేకము గలవు. జమీందారీలందు అట్టివి తలపెట్టనే తలపెట్టరు. అందుచే ఈ రెండు యితరుల సామ్యముదాపుట న్యాయము గాదు. ప్రభుత్వమువారి ధోరణి యిట్లుండబట్టియే, బొబ్బిలి రాజాగారి నాయకత్వమున నున్న జస్టిసుపార్టీ పక్షమునకు చెందిన పట్నాయకుగారి చట్టమునకు గూడ భయపడుచున్నారు. బొబ్బిలి, వెంకటగిరి రాజుల సహాయము

ఎస్టేట్సు లాండు ఆక్టు సవరణ సరియగురీతి జరుగవలెనను ఆందోళనను అణచివేయుటకు బొబ్బిలిరాజాగారు 1933 లో మదరాసునందు తమపార్టీ సభ జేసిరి. ఆ సభయందు నిశ్చయించిన ప్రకారము కొన్ని సవరణలు సదరు చట్టమునకు అంగీకరించబడెను. వెంకటగిరి కుమార రాజాగారు, వాటిని ప్రతిపాదింప నోటీసొసంగిరి. వాటిని కొద్దిమార్పులతో పట్నాయికుగారు తమ బిల్లులో చేర్చిరి. బొబ్బిలిరాజాగారు తిరుత్తనిలో 2-8-35 తేదీన జరిగిన జమీను రయితు మహాసభయందు తమ ప్రారంభోపన్యాసమున, పట్నాయికుగారి బిల్లునకు తమపార్టీ తోడ్పడునని చెప్పియుండిరి. గత ఐదేండ్లలోను ఆర్థిక మాంద్యము యథాప్రకారముగ నున్నది. ప్రజల పేదరికము పట్ల సానుభూతిచూపి, సహాయము చేయుటకు యితర దేశములలో నాణెముల విలువ తగ్గించియు యితర విధములను తోడ్పడుచున్నారు. ఈదేశమున ధాన్యము యితర దేశములకు ఎగుమతియగుటకు బదులు, విదేశములనుండి దిగుమతి యగుచున్నది. ఇండియా ప్రభుత్వమువారు అసెంబ్లీలో ఆందోళన ననుసరించి దిగుమతిపన్ను విధింప నిశ్చయించిరి. మదరాసు ప్రభుత్వము వారు మార్కెటింగు ఉద్యోగుల నియమించిరి. ప్రస్తుత మున్న చట్టము 38 వ సెక్షను ప్రకారము ఆర్థిక మాంద్యము గలదని రివెన్యూ బోర్డుసభ్యుడు గడంగియున్నచో, పట్నాయిగారు యీచట్టము ప్రవేశపెట్టుటకే అవసరముండెడిది కాదు. యుద్ధానంతరముండిన అత్యధికపు ధరలననుసరించి నిర్ణయించిన రాజభాగములు, శిస్తులు యిపుడు తగ్గియున్న ధరలననుసరించి తగ్గించుట అవసరమని రివెన్యూ సభ్యునకు నచ్చజెప్పుటకు యింకను యెట్టికారణములు సూచింపవలెనో తెలియకున్నది. తిరుత్తని సభలో బొబ్బిలిరాజాగారు తోడి జమీందారులకు రయితులకు యొక్కవ సౌకర్యము లొసంగవలెననియు, వ్యవసాయము నూతనపద్ధతులను అభివృద్ధి చేయవలెననియు హెచ్చరించియుండిరి. ఫలసాయములో సగమునకుపైగా జమీందారునకే ఒసంగవలసి యున్నపుడు రయితులెవరు వ్యవసాయము విస్తరింప సాహసింతురు! కావున జమీందారులు ఉదారస్వభావము చూపవలెనని కోరెదను. బలవంతపెట్టి జమీందారులును, ప్రభుత్వమువారును శిస్తులను పూర్తిగ వసూలు చేయగల్గుదురు కాని, అందువలన ముందుగ రయితునకు క్రమేణ, భూస్వామికి నాశము సంభవించును. కావున వ్యవసాయదారుని రూపు మాపగూడదని జమీందారులను కోరుచున్నాను. అని బి. దాసుగారు నుడివిరి.

తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షులగు టి. పున్నయ్యగారు ప్రతినిధులకు స్వాగత మొసంగుచు ఉపన్యసించిరి.

అధ్యక్షులగు నిష్టల సోమయాజులుగారు, తమ ఉపన్యాసమునందు జమీందారు, రయితులపొత్తు తండ్రి కొడుకుల పొత్తువలె నుండవలెనని దెలిపిరి. రయితులందరు కట్టుగనుండి, తమ సత్తువ నెరింగి జమీందారులను లొంగదీయవలెననిరి. విద్యావ్యాప్తియు, ఐకమత్యము లేకుండుటయే ప్రస్తుతలోపములనిరి. నాయకులనబడువారు శాసనసభ్యులు తమవద్ద ఓట్లకు వచ్చినప్పుడు తమకేమి మేలుచేసిరని ప్రశ్నింపగోరిరి. జస్టిసు పార్టీవారు పట్నాయికుగారి బిల్లును ఎదిరించుట న్యాయముగాదనిరి. ఈ విషయమున ప్రభుత్వమువారి చర్య గర్హ్యమనిరి. రైతులను రక్షించుభారము ప్రభుత్వముపైనే యుండగ అట్టిదాని కనుకూలమగు చట్టమును ఎదిరించుట న్యాయము కాదనిరి. తరువాత పట్నాయికుగారి చట్టమును విపులముగ విమర్శించి బోధపరచిరి.

తీర్మానములు.

సభలో యీ దిగువ తీర్మానములు ఆమోదించబడినవి:—

1935 సంవత్సరపు రెండవబిల్లు ధరలు తగ్గినందున అందు కనుగుణ్యముగా శిస్తులు తగ్గించుటకు ఉద్దేశింపబడిన ఎం. ఆర్. పట్నాయకుగారి బిల్లును యీ సభవారు బలపరచుచు ప్రభుత్వమువారు అందుకు ప్రతికూలముగా నున్నందుకు విచారించుచున్నారు.

పలుతావులందు నగదు శిస్తులపద్ధతియే అమలునందుండుటచేతను, కొన్నిచోట్ల సగముపంట లేక 50o/o, 60o/o వంతు రాజభాగముగా వసూలు చేయుచున్నందునను, యీచట్టము వెంటనే అమలు జరుపకున్నచో రయితులు భూములను విడిచిపెట్టవలసివచ్చును. జమీందారులు తిరిగి వారిస్థానే రయితులను నియమించుట కష్టమగుననియు యీ సభవారు తలంచుచున్నారు.

రయిత్వారీ భూములందున్న సౌకర్యములు హక్కులు జమీందారీ భూములందు లేనందునను జమీందారీ రయితుల విషయమును యీచట్టమంగీకరించినచో రయిత్వారీ భూములకుగూడ అమలు జరుపవలసి యుండునను కారణమున ప్రభుత్వమువారు యీ బిల్లును నిరాకరించుట సమంజసముగ లేదని అభిప్రాయపడుచు ప్రభుత్వ ప్రతికూలతకు యీ సభవారు కినియుచున్నారు.

ధరలుపడిపోయి, ఆర్థికమాంద్యము ప్రబలుచున్న ఈ కాలమున ప్రభుత్వమువారు ఈ మండలము సెటిల్‌మెంటు పనులు అతివడిగా కొనసాగించుటను యీ సభవారు నిరసించుచున్నారు.

గంజాంజిల్లాలో వర్షములు లేక పంటలు చెడినందున యీ ఫస్లీయందు తగు రెమిషనులు ఒసంగవలసినదిగా జమీందారులపై ప్రభుత్వమువారు ఒత్తిడి కలిగించవలెనని యీ సభవారు కోరుచున్నారు.

పండ్లు కట్టబడును

డాక్టర్

యం. కె. కోరాగారి

దంత చికిత్సాలయము,

ట్రంకు రోడ్డు, నెల్లూరు.



ఆహారమును బాగుగా నములుడు! జీర్ణశక్తి పెంపొందించుకొనుడు! ఆరోగ్యమును పొందుడు! చెడిన, ఊడిన దంతములను పూర్తిగాగాని విడివిడిగా ఒక్కొక్కటిగాగాని కట్టించుకొని, సౌందర్యమును పొందుడు యువకులారా!

సౌందర్యమే సౌఖ్యము.

దంతముల సెట్టు గ్యారంటీ ఉపయోగము

దంతములకు, చిగుళ్లకు సంబంధించిన అన్ని వ్యాధులలో మా సలహాగైకొని చికిత్సపొందుడు చార్జీలు సులభము. అందరకు అందుబాటుగా నుండును.

లకోటా ప్రశ్నలు.

ప్రత్యక్ష నిదర్శనం.

మీ సీల్డు కవరులోని అయిదు ప్రశ్నలకు ఫలితములు దేవీ మహిమచే వ్రాసి సీల్డుకవరు సహా పంపుటకు రు 1-8-0. సం॥ ఫలితం నెలలవారీ రు1-8-0. గ్రహపీడా నివారణయంత్రం రు 8-8-0

శ్రీ సరస్వతీ జోతిషాలయం.

సోమాని సోమశేఖరశర్మ దేవాలయంవీధి,

[illegible]

నవీనపద్ధతి! ప్రత్యక్షనిదర్శనం!

అత్యద్భుత జాతక ఫలితములు

జననకాలం తిథి, వారం, నక్షత్రం. జననస్థలం పంపవలెను.

ఒక సం॥నకు విదశాఫలములు, రెండు సం॥

ముఖ్యాంశము స్వభావము	రు- 2-0-0
ఒకదశకు భుక్తిఫలములు	6-0-0

జాతకం లేని వారికి సాంఖ్యశాస్త్ర ప్రకారమున్ను, రేఖాశాస్త్ర ప్రకారమున్ను వ్రాయుటకు ఒక సం॥ఫలితములు. స్వభావము ముఖ్యాంశములు. రు- 8-0-0

12 సంఖ్యలు- హస్తముద్ర నకలు పూర్తిగా మము వ్రాసిపంపవలెను- పోస్టేజి ప్రత్యేకం- జ్యోతిషవిద్వాన్ ఇవటూరి మన్మథరావు, మారిస్‌పేట, తెనాలి, గుంటూరుజిల్లా.

విచిత్రతర జ్యోతిషము,

జాతకమున్నా—లేకున్నా—"ప్రశ్న" యని వ్రాసి,పైము లేది వ్రాయుడు. 2 ప్రశ్నలకు ప్రశ్నజవాబులు రు. 1. సం॥ ఫలం రు. 1, జీవితచరిత్ర రు. 8, శ్రీ మేధా అప్పలాచార్యులు.

కొత్తగ్రహారం, కాశీ బుగ్గ పోస్టు. (గంజాం.)

"ప్రకటన"

నెల్లూరు పర్మనెంటు ఫండు (లిమిటెడ్) నెల్లూరు

ఒక సంవత్సర పరిమితిగల ఫిక్సెడు డిపాజిట్లు ఫండు చందాదారుల వద్ద నుంచి సం 1 కి రు. 100 1 కి రు. 3—8—0 లు వడ్డీసంతున డిపాజిట్లు తీసుకొనబడును.

బి. ఆదిశేషయ్య,
కార్యదర్శి.

చందాదారులకు సూచన.

తిరుగా పత్రిక ప్రారంభించి 21-9-35 తో సంవత్సరమైనది. క్రొత్త చందాలు వెంటనే చెల్లించవలెను. ప్రథమమునుండి చందాలు పంపనివారు వెంటనే పంపవలెను. పత్రిక అక్కరలేనివారు ముందుగనే వ్రాసిన అనవసర ఖర్చులు తగులకుండా సాయపడిన వారగుదురు.

—

వెంకటగిరి దివానాను

వెంకటగిరి దివానుగ శ్రీహరిరావుగారి నియామకము గురించి మద్రాసు మెయిలులో ప్రకటింపబడినవార్త అబద్ధమని తూఫిగ్ తెలియుచున్నది.

సంపాదకుడు.

జమీన్ రైతు
శుక్రవారము.
11—10—35

ఇటలీ - అబిసీనియా యుద్ధము.

జాతి సమితివారు కినిసినను, యితర ప్రఖ్యాతదేశములు ఏవగించినను, సకారణము గాదని నిష్పక్షపాత సంఘములు నిరూపించినను, తుదకు మసోలినీ నియంత, ప్రపంచము నంతటినిధిక్కరించి అబిసీనియాపై ధ్వజమెత్తినాడు. యుద్ధ ప్రకటనము గావించిన ఇటలీ సైన్యాధిపతి తాము ఇటలీవదలి 'రంతదూరమేల వచ్చినది తెలుపక అబిసీనియాయందు సమర సన్నాహములు చేయబడుచున్న వనియును, ప్రజాసమూహమంతయును సైన్యమునందు చేర్పబడుచున్నదనియును కారణములుగ, తాము అబిసీనియాపై దండెత్తివలసి వచ్చినదని ప్రకటించిరి. మసోలినీగారికి శిష్యుడే కదా ఇటాలియను సేనాధిపతి డెల్బోనోగారును. ఎట్టికారణములు నిలువక పోయినపుడు అబిసీనియా అనాగరక జాతియని మసోలినీగారు నిర్ధారించి దండయాత్రకుగడంగిరి. డెల్బోనోగారు, ఇటలీ స్నేహమో, మరణమో గోరుకొండని హెచ్చరించుచున్నాడు.

యుద్ధకాండ ఇంక ప్రారంభదశయందేయున్నది. వార్తావళిని ఇదమిద్ధమని ఇంతలో మనము నిశ్చయింపతగదు. పట్నముల వెంట పట్నములు శత్రుహస్తగతములగుచున్నవట. ఎరిట్రియా డానివల్ రెండురంగములుగ విభజింపబడి ఇటలీవారు సమరమును సాగించుచున్నారు. తీవ్ర సంఘటనమునకు గడంగక అబిసీనియనులు వెనుకంజ వేయుట యుద్ధనీతియని వినబడుచున్నది.

అడ్డోవానగరము ఇటాలియనుల హస్తంగతమయిన తర్వాత విజయపథమువారు విశ్రాంతి గైకొనుచుండుటచేత అబిసీనియనుల కుతూహలము హెచ్చగు వార్తలు గలవు. గాని అడ్డోవానగరము ముందుగనే నిర్మానుష్యముగ ఖాళీచేయబడినదని అబిసీనియావారు వాపోని, ఈ విజయము కేవల సంఘర్షణమేగాని, తీవ్ర పోరాటములు జరుగుటలేదని ప్రకటనలు వచ్చుచున్నవి. ఏని రహస్యమేమి? ఇరుపక్షములవారును తీవ్రమగు సంఘర్షణమునకు సంసిద్ధులగుచున్న వారనియే గదా!

ప్రపంచదృష్టి అంతయు నే డాఫ్రికావంకకు తిరిగినది. యుద్ధకోలాహలము నందు అబిసీనియాదేశము ప్రపంచ సానుభూతిని వలసినంత సముపార్జించినది. జాతిసమితివారు ఇటలీ అపరాధియని నిర్ణయించిరి. నాగరక జాతుల పట్టికనుండి ఇటలీ నామమును తుడిచివేయుటకేకగ్రీవముగ నామోదింపబడినది నిర్బంధములను అమలులో నుంచుటకు సుముఖ వాతావరణము కల్పింపబడుచున్నది. సభ్యులందరును ఏకోన్ముఖముగనైన నీ నిర్బంధములను అమలునకు తేవచ్చును. లేనిచో, ముఖ్య రాజ్యముల వారికి అధికారము నొసగనచ్చును అది నుండియును సంశయచిత్తమై తామరాకు మీని నీటిబిందువువలెనుండు ఫ్రాన్సు దేశమయొక్క అంతర్యమింకను తేలకుండుట విచారకరము. లావలుగారు బ్రిటను రాజ్యమునకు చేయూతనొసగుటలో నించుకేనియును వెనుకాడని చందమున మృదుమధుర వాక్కులను ప్రయోగించును. కాని, కార్యభారముపట్ల ఇటలీవారియెడ తాము అంతరంగికముగ గావించుకొనిన సమాధానములు అంకుశములవలె పీడించుచున్నవి. పాపము ఏమి చేయుటకు? ఆర్థిక నిర్బంధకాండ సాగునంతవరకు తమయెడ నించుకేనియును సంశయింప సనవసరమని లావలుగారు పలుకుదురు. సైనిక నిర్బంధము లవసరములగుచో— అదియే సంశయము— అచటనే బ్రిటనునకును ఫ్రాన్సునకుగల భేదభావములు.

అమెరికా సంయుక్తరాష్ట్రములవారి వైఖరి ఇటలీవారి చర్యలను నిరసించుచుండుట శుభసూచకమే. యుద్ధరంగమునకురికిన ఇరుసహములవారికిని అమెరికాదేశము యుద్ధసామగ్రిని ఎగుమతి చేయరాదనిఅధ్యక్షుడు ప్రకటించి, అమెరికాప్రజలకు మార్గమును జూపినాడు. ఇటలీ నౌకలను అమెరికావారు బహిష్కరించుట అవసరమని కార్యదర్శిగారు విపులపరచిరి. అమెరికావారి ప్రతిరోధము ఇటలీవారికి ఫ్రక్కలోని బల్లెముగాకపోదు. జపాను దొగతనమువారు తీవ్రచర్యల కింకను గడంగకపోయినను తమ తటస్థ్యమును ప్రకటించిరి. జర్మనీ దేశ తటస్థ భావమును హిట్లరుగారు వెలువరుచుచూ, ఇటలీ అబిసీనియా దేశముల భావి కార్యక్రమమును సునిశిత దృక్కులతో నిరీక్షించుచున్నారు. జర్మనీ తాటస్థ్యము పయోముఖ విషకుంభము వంటిదని రాజ్యాంగవేత్తలు సంశయించుచునే యున్నారు. మెనులు ఎన్నికల విషయమున హిట్లరు ప్రసక్తియే ఏరోపా రాజ్యాంగమును కల్లోలము గావించినపుడు సమరోన్ముఖుడైన హిట్లరు మానసమునందు విషబీజములు లేవని యెవరు నమ్మగలరు?

ఇటలీ అబిసీనియ పోరాటము ఇరుపక్షముల భావిభాగ్యోదయముల విషయమునబోరాడుచుండ, ఈసమస్యప్రపంచ పరిణామ సమస్యయగుట చిత్రమైనది. ఇటలీ సామ్రాజ్యవాంఛ పరివశమై బలహీనదేశమును కబళించుట అక్రమమనియు, నీయక్రమమును డీకొనుట ధర్మమనియును, జాతి సమితివారు నిర్బంధములను ప్రయోగింతురనుట సర్వజనాంగీకృతము. వాంఛనీయమును. ఫ్రాన్సు బ్రిటను దేశములు స్వల్పరాజ్యములకు నాయకత్వము నహించి, ఆఫ్రికా రాజకీయములందు ప్రవేశముకల్పించుకొనుట కేవల పరోపకారబుద్ధికాదని బహుజనాభిప్రాయము. లీగుసభయందు ఉపన్యసించుచూ, పలుమారు మసోలినీగారు బ్రిటిషువారిని ఇండియా వైఖరిని జ్ఞప్తికి దెచ్చుచు గావించుచూ తెచ్చుచుండిన నిందాగర్భిత వాక్యములకు ప్రత్యుత్తరమోయని, హోరుగారు, తాము ఇండియా కొసంగిన సంస్కరణములను గడించుకొనినపుడు ప్రపంచ మంతయును ముసి ముసి నవ్వులు నవ్వినది. బ్రిటను సామ్రాజ్యతృష్ణ చేత మధింపబడుచూ, ఇటలీ అబిసీనియా వ్యవహారముల మధ్య వర్తిత్వము మూలమున తమ ఆఫ్రికా సామ్రాజ్య సౌధమునకు స్థిరమైన పునాదులను వేసికొనుచున్నదని యూహించుటకు అవకాశములు లేక పోలేదు. మధ్యధరాసముద్రరాన ఇటలీప్రాబల్యము చేత సంతరాయము గలుగగలదను హృదయావేదన ఇంగ్లండును బాధింపకున్నదియా? అబిసీనియా ఇటలీహస్తంగతమైన మరునాడు కెన్యా, ఈజిప్టు, తూర్పుఆఫ్రికాలగతి ఏమగునోయను భీతి లేకపోయెనా? ఇంగ్లండునుండి ఇండియాకు వచ్చు మార్గసంరక్షణము మరపునకు వచ్చునా? కావున లీగుసమితివారు ఇటలీవారి చర్యలక్రమములని పరిగణించుటలో చిత్రము లేదు. పరిగణింపక తప్పదు.

ఇండియా ప్రజలస్థితి మాత్రముమిక్కిలి రమే. కృష్ణవర్ణుల నాగరకులను సూత్రమును స్థిరీకరించినను మసోలిని ప్రసంగములకు తగు ప్రత్యుత్తర మొసగుట ఆసియావాసులందర ధర్మమేగాగలదు. అబిసీనియా స్వాతంత్ర్య సంరక్షణ వలసిన సకలసహాయము భారతీయులు చేయుట ఉత్తమధర్మము. అమృతపానముకొరకు దేవతల పంక్తియందు చేరిన రాక్షసులగు సామ్రాజ్యవాదుల లోక్యము దుర్భరమగుచున్నది. తన్మూలమున ఆసియా దాస్యకాల పరిమితి దీర్ఘము గాగలదు. సామ్రాజ్యవాదులు నిర్బంధములను అమలుననుంచి ఇటలీదేశమును రాజీకి గొనినచ్చి, అబిసీనియా చక్రవర్తి మోద నలుగురు నాలుగుచేతులు వేతురాయను సమస్య సకల ఆసియాదేశము భాధించుట విపరీతముగాదు. కాలగర్భము నెట్టి చిత్రములుద్భవ మందనున్నవో, ఎవ్వరికెరుక?

అస్తమయము.

—

శ్రీమతి పొణకా కనకమ్మగారి తనయ, విదుషీమణి, సుగుణశీల, మరుపూరు పిచ్చిరెడ్డిగారి అర్ధాంగి వెంకటసుబ్బమ్మగారు, మానసమురోజులుగా హృదయ బలహీనముచే బాధపడుచు, గత 5 తేది సాయంత్రం 4 గంటలకు మద్రాసు ఎగ్మూరు స్త్రీల ఆసుపత్రియందు అకాలమరణమునందినదని తెలుప చింతిలుచున్నాము. కనకమ్మగారి కుటుంబము, 1914 సం॥ మొదలు రాచకీయ వాతావరణమున త్యాగ ధైర్య సాహసములకు నిలయమైనది; వెంకటగిరి దుష్పరిపాలనా రథచక్రముక్రింద నలిగి రూపుమాసినది. ఆ త్యాగకుండమునుండియే నేడు దశదిశల వ్యాపించుచున్న జమీన్ రైతు లత అంకురితమైనది. దుఃఖనిమగ్నమగు అట్టి కుటుంబమునకును, తనయను గోల్పోయి కడుపుశోకము ననుభవించుచున్న కనకమ్మగారికిని మా సానుక్రోశమును దెలుపుచున్నారము.

వెంకటగిరి దివానాను.

—

రా॥ బా॥ పానుగంటి శ్రీహరిరావు పంతులవారిని తిరుగా వెంకటగిరి దివానుగానియమించిరను పిడుగువంటి మద్రాసు మెయిలు వార్త మమ్ములనే నిర్ఘాంతపరచినది వెంకటగిరి రైతుల వెంట కలవరపరచుచున్నదో చెప్పజాలము.

పంతులవారు క్రిందటి పర్యాయము 8 సం॥లు ఇచ్చట దివానుగానుండి రైతులకు చేసిన అపకారములు ఇంకకొన్ని తరములనుభవించినను తట్టుకొనునికావు

ఆమహాను భావుని హయాములో జరిగిన చేతగాని పరిపాలనా ఫలితమే దీర్ఘనిద్రా ముద్రితులగు రైతుల మేల్కొల్పి నిరంతరాందోళనకు గడగునట్లు చేసినది. హైందవ జాతి యైక్యమునకు లార్డు కర్జను ప్రభువెంత ఉపకారిగా పరిగణింపబడుచున్నాడో, జమీన్ రైతులును ఈ పంతులవారినట్లే సన్మానింతురు. రైతులపై దావాలు వేయించి కోర్టులకు లాగుటకన్న వీరు చేసిన కార్యమేమంతయైనను లేదు. వీరి హయాములో వకీళ్లు బ్రతికిపోయిరి. అన్నిదావాలే! ఎంత చెప్పుకొన్నను ఒక్కటైనను రైతును తీర్మానించిన పాపమునబోలేదు. వీరు చేయించిన డిక్రీలు షుమారు 16 లక్షల విలువగలవి 11 వేల డిక్రీలు ఇంకను నిల్వలోనున్నవి. వీరికి వేతనమాముగ లక్షరూపాయిలు ఎస్టేటు సమర్పించుకొన్నందుకు ఫలితముగా శాశ్విత జమీన్ రైతు పోరాటమును ఎస్టేటుకు అంటగట్టిపోయిరి, వీరి హయాములో జలాధారములు పూర్తి దుస్థితి బట్టిపోయినవి. ఇంతటి మహోపకారిని తిరుగా దివానుగా నియమించి రైతుల హృదయములోని పుండును రేప ప్రయత్నించుటకు కారణమేమియో మేమూహింపలేకున్నాము.

రైతులెల్లరు వెంటనే మేల్కొని నిరంతరాందోళన సాగించి ప్రతిపల్లెయందును సమావేశముల జరిపి తమ అసమ్మతిని ప్రభుత్వమునకును, ఎస్టేటువారికిని తెలియజేసి ఈ నియామకమును రద్దుపరిపించువరకు నిద్రబోరనిమాయాశయము.

నెల్లూరు జి॥ రై॥ సంఘము

కమిటి మీటింగు

17-10-35 తేది ఉదయం 10 గం॥ నెల్లూరులో కమిటిమీటింగు జరుగును సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థన.

చర్చించబడు విషయాలు.

(1) దివాను నియామకమును గూర్చియు,

(2) చిత్తూరుజిల్లాబోర్డు ఎలెక్షనులో ఈసంఘమువారు చేయవలసిన సహాయమునుగూర్చియు,

(3) అవసరమగు యితరవిషయములు.

బ॥ వెంకట్నారాయణరెడ్డి,
అధ్యక్షుడు.

మున్సిపల్ కమీషనరు నెల్లూరు

తే10 దీ నాడు యింటిపన్నుల అప్పీల్లు కమీషనరుగారు విచారించి యిండ్లు తనిఖీచేయకనే ఖాయపరచినారు. రిజిస్టరు డాకుమెంట్లుకున్న ఆలోచింపుమనిరి. అన్నియిండ్లు తనిఖీ చేయుజాలమనిరి. యిక సూపర్ వైజర్ గారి తనాఖా ఎగ పోతుంది. యీ కమీషనరుగారు పౌరుల విధంగా బహిష్కరించారు. —పౌరుడు.

హామండు కమిటీ విచారణ.

డీలిమిటేషన్ కమిటీవారు కావించిన రిపోర్టుపై హామండు కమిటీవారు అన్ని రాష్ట్రములందును సంచారము సల్పి, ప్రజాభిప్రాయమును, మరికొందరి సాక్ష్యమును గైకొనుచున్నారు.

వీరి విచారణలో ఎన్నికలలో జరుగు మోసములు, పోకిరితనము, అన్యాయము తెలుపబడినది. ఎన్నికలను సక్రమముగ జరుపు పద్ధతులను వీరు ఆలోచించుచున్నారు.

ఒక ఎన్నికలలో 300 మంది పురుషులు మహమ్మదీయ ఘోషాస్త్రీలవలె ముసుకులు ధరించి ఓట్లు యిచ్చిరనియు నామినేషన్ పత్రములు బహుస్వల్ప నియముల నాధారము చేసుకొని తిరస్కరింపబడెననియు, పోలింగుఆఫీసర్లు, ప్రిసైడింగు ఆఫీసర్లు స్వల్పవేతనోద్యోగులగుటచే లంచములు తీసుకొని అక్రమములు జరుపుచున్నారనియు, మొదలగు విషయములు వీరి విచారణలో వచ్చినవి. వీటిని తొలగించుటకును, బాలెటింగు రహస్యంగా జరుగుటకును వీరు ఆలోచించుచున్నారు.

ఈ కమిటీవారెన్ని మార్పులు కలిగించినను రంగుపెట్టెల బాలెటింగు పద్ధతి ప్రవేశపెట్టిననే తప్ప ఎన్నికలయందు ఓటర్లకుకల కష్టములు తొలగజాలవు ముఖ్యముగ జమీందారీలలో ఓటర్లుపడు బాధలు వర్ణనాతీతము. పోలింగుపజెట్లు ఎస్టేటు తహశీలుదార్లు, నౌకరులు అగుటచేత, ఎస్టేటువారిఆజ్ఞలను శిరసావహింపనివారు నిరంతరము కష్టములపాల్పడచేయ బడుదురు. ఇందులకు నిదర్శనములు వేనకువేలు కలవు. కాన హామండు కమిటీవారు రంగుపెట్టెలవోటింగు పద్ధతిని గురించి తీవ్రాలోచన సలుపవలసియున్నది.

ఉప్పుసౌకర్యాలకు మద్రాసులోసభ.

గాంధీ-ఇర్విన్ ఒడంబడిక అక్షరాల జరిపెదమని భారతశాసనసభలో అర్థిక సభ్యుడు తెలిపియుండెను. ఇటీవల స్వల్ప కారణములచే ఉప్పుసౌకర్యములను ప్రభుత్వమువారు తొలగించిరి. ఒడంబడిక వలన లాభపడవలసిన బీదప్రజలు చాలా నష్టపడిరి. ఒడంబడికలోని ఉప్పుసౌకర్యములను విచారించుటకు అక్టోబరు 3 వ వారంలో కాంగ్రెసుశాసనసభలయొక్కయు, కాంగ్రెసువాదులయొక్కయు సభజరుపనని ఆచార్య రంగా ఎం. ఎల్. ఏ. గారు ప్రకటించుచున్నారు.

సమితి మహాసమావేశము.

ఆస్ట్రియా, హంగేరీ ప్రతినిధులు ఆక్షేపణ తెల్పుట.

ఉపసంఘము వారి నివేదిక ఆమోదింపబడుట.

13 మంది సభ్యుల ఉపసంఘపు నివేదికను 6 మంది సభ్యుల ఉపసంఘపు నివేదికను చర్చించి ఆమోదించుటకై సమితి సంఘమువారు సమావేశమయిరి.

ఇటలీ ప్రతినిధి ఆత్మసంరక్షణకై గావింపబడు ఏర్పాటులను నిరోధించుటకు ఏ అంతర్జాతీయ సంస్థకుగాని అధికారము లేదనియు, ఎతియోపియా దేశమునందలి ప్రజలందరు సేనయందుచేర వలయునని ఎతియోపియా చక్రవర్తి గావించిన ప్రకటనవల్ల ఏర్పడిన పరిస్థితులననుసరించి, కాల నీలమందున్న ఇటలీసైనికుల సంరక్షణార్థమై ఇటలీ ప్రభుత్వమువారు కొన్ని చర్యలనవలంబింపవలసివచ్చెననియు, ఆత్మసంరక్షణకై కావింపబడు కార్యములు న్యాయసమ్మతమైనవనియు, సమితి సిద్ధాంతముల కించిన్మాత్రము విరుద్ధమైనవి కావనియు తెల్పిరి.

అబిసీనియా ప్రతినిధి.

మాట్లాడుచు ఇటలీ దేశము సమితి నిబంధనల నుల్లంఘించుటచే 16 వ ఆర్టికలు ననుసరించి ఇటలీపట్ల నిర్బంధములను అమలునందుంచవలయు ననికోరిరి.

ఉపసంఘ నివేదిక.

ఉపసంఘ సమావేశమువారు సమితి నిబంధనలను ఇటలీదేశము ఉల్లంఘించినదని ఏకగ్రీవముగ తీర్మానించిరి.

సమితి మహాసభ.

9 తేది సాయంకాలం సమితి మహాసభ ప్రారంభమయ్యెను. సమితి నిర్మాణపు 12 వ ఆర్టికలుకు విరుద్ధముగ ఇటలీ దేశము యుద్ధమునకు గడంగినదని సమితి సంఘమువారు నిర్ణయము గావించి ఈవిషయమై మహాసభవారు వెంటనే చర్య జరుపుట ఉచితమని తోచుటచే ఈమహాసభ సమావేశపరుపబడినది.

ఆస్ట్రియా ప్రతినిధి ఆక్షేపణ

సమితి సంఘమువారు గావించిన నిర్ణయమును ఆస్ట్రియా ప్రభుత్వమువారు ఆమోదింపజాలకున్నారు. ఇటలీ పట్లవారికి సంపూర్ణముగు సానుభూతి కలదనియు, ఇటలీ స్నేహమును వారెన్నటిని వదలుకొనజాలరనియు తెల్పిరి.

హంగేరీ విముఖత

ఇటలీపట్ల నిర్బంధములను అమలునందుంచవలయునను నిర్ణయమును హంగేరీ ప్రభుత్వమువారుకూడ ఆమోదింపజాలరని హంగేరీ ప్రతినిధి తెల్పెను.

బ్రిటను ప్రతినిధులు

నిర్బంధములను అమలునందుంచు విషయమై అనవసరముగ ఆలస్యము జరుగగూడదని బ్రిటను ప్రతినిధులు పట్టుదలతో నున్నారు. నిర్బంధముల విషయమై బ్రిటను ఫ్రాన్సు ప్రతినిధులకు ఏకాభిప్రాయము కుదిరినది.

సభ 10 తేదికి వాయిదా వేయబడినది.

నిర్బంధములను అమలు నందుంచుటకు ఉపసంఘము.

నిర్బంధములను అమలు నందుంచు విషయమై దక్షిణాఫ్రికా, పర్షియా, యూగోస్లావేకియా, జెకోస్లవేకియా, గ్రీసు, ఆస్ట్రేలియా, స్వీడను, బెల్జియం, నెదర్లాండ్సు, పోలండు, స్విట్జర్లాండు దేశముల ప్రతినిధులు ఆహ్వానింపబడిరి.

యూగోస్లావేకియా, స్విట్జర్లండు, స్పెయిను, జర్మనీ దేశములుకూడ ఇటలీ పక్షమున నుండునని గోయునగరమున యభిప్రాయ పడుచున్నారు.

అమెరికావారి సానుభూతి

న్యూయార్కు అమెరికనులు ఈ నెల మొదట 2 వాయు విమానములను అబిసీనియా చక్రవర్తికి బహుమతిగ పంపిరి. న్యూయార్కునుండి అబిసీనియాకు విమానమును పంపుట కగుఖర్చులను కూడ వీరేయిచ్చిరి.

అమెరికావారి నిషేధము.

ఎతియోపియా ఇటలీ దేశములకు ఆయుధసామగ్రి పోకుండునట్లు తగు ఏర్పాటులు చేయవలయునని కష్టమ్సు ఉద్యోగులకు అమెరికా ప్రభుత్వమువారు ఉత్తరువుల నొసంగిరి. ఫ్రెంచి సోమలిలాండుకు కూడ ఆయుధముల ఎగుమతి తాత్కాలికముగ నిషేధింపబడినది.

హిట్లరు ప్రకటన.

అంతర్జాతీయ వివాదములందు అనవసరముగ జోక్యము కలుగజేసికొను ఉద్దేశము జర్మనీకి లేదని తెలిపిరి.

జపాను వైఖరి.

నిర్బంధములను అమలునందు విషయమై జపాను ఎట్టిజోక్యము కలుగజేసికొనదని తెలియుచున్నది.

జిల్లాబోర్డు ఎన్నికలు.

చిత్తూరు, అనంతపురం, బళ్లారి, కర్నూలు, పశ్చిమ గోదావరి, టిన్నెవల్లి జిల్లాబోర్డుల ఎన్నికలు యీ నెల 28 తేది జరుగనున్నవి. ఇదివరకు జరిగిన ఎన్నికలు పార్టీ పద్ధతులపై జరుగక వ్యక్తుల పేర్లతో పోటీలు జరిగినవి. ఈసారి కాంగ్రెసు పార్టీ పోటీచేయుటకు నిర్ధారణ చేసుకొనినది ప్రతిపక్షమును పరిశీలించుటకు అభ్యర్థులు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారిచే నియమింపబడుచున్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికలలోను, శాసనసభా ఉపఎన్నికలలోను ఓటర్లు తమవిధిని గుర్తెరింగి కాంగ్రెసు అభ్యర్థులకే హెచ్చుఓట్లనిచ్చి విజయవంతులుగ చేసిరి. అసెంబ్లీ ఎన్నికలో దత్తమండలముల (కాంగ్రెసు) అనంతశయనంగారికి 12565 ఓట్లును, జస్టిసు అభ్యర్థి యం. రామకృష్ణారెడ్డిగారికి 3868 ఓట్లును వచ్చెను. శాసనసభా ఉపఎన్నికలో చిత్తూరుజిల్లాలో సి. ఆర్. రెడ్డిగారికి జస్టిసు ప్రోత్సాహము కొరవడిపోయెను. బడ్జెటు సెషన్ తప్పించుకొనుటకై నామకార్థంగా మున్సిఫ్ వేతనమునకు చినరామయ్యగారిచే జస్టిసు పార్టీవారు నామినేషన్ దాఖలు చేయించి పోటీ పూనునటుల చేసిరి. అనంతపురం ఉపయెన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓబిరెడ్డిగారు ఎన్నుకొనబడిరి. కాంగ్రెసువారు దేశమునకై గావించిన త్యాగము, వారి సేవ, త్వము జ్ఞప్తి యందుంచుకొని, జమీందారులు, పూర్వస్వేచ్ఛలు, పార్టీ కక్షలుగాని మనమునందుంచుకొనక, ఎవరి పార్టీవారు కలిగియు ఆశలు, భయ వాగ్దానాలకు మోసపోక, ఓటర్లు తమ విలువ కనుగొని ఓట్లను కాంగ్రెసు అభ్యర్థులకేయిచ్చి, విజయవంతులగ జేసి, కాంగ్రెసుపట్ల ప్రజల కిగల విశ్వాసమునెల్లడ ప్రపంచానికి మరొకమారు ప్రకటించవలసి యున్నది.

రాపూరు వార్తలు

ఆసుపత్రి

ఒక పౌరుడు.

ఇక్కడ ఇంగ్లీషు ఆసుపత్రి యున్నది. ప్రజల కేమాత్రము ఉపకరించడములేదు. డాక్టరువారి చర్యలు విపరీతములు. ఈ ఆసుపత్రిలో మందుల కంటె బందలూరులు విపరీతముగా దొరుకును. పంపాయలెవ్వరు ఆసుపత్రికి వచ్చుటలేదు. ఈ డాక్టరువారు 1-3-34 తేదిన వచ్చినారు. వీరి చర్యలుగూర్చి గ్రామస్థులు 15-11-34 తేదీన జిల్లా డాక్టరువారికి ఒక అర్జీపెట్టినారు. 1-6-35 తేదీన జిల్లాబోర్డు డెలిగేట్ ప్రెసిడెంటుగారయిన అబ్బాయినాయుడుగారు కూడ వచ్చి విచారించి పోయినారు. గాని యింతవరకు వీరిని మార్చలేదు. కాంపౌండరు ద్రవ్యంగు చేయుచుండును ద్రవ్యంగు చేయు సాహెబువల్ల కాంపౌండింగు చేయుచుండును.

వెంకటగిరి ప్రమాదము జరిగిన తర్వాత చేత గాని కాంపౌండర్ల మందులు ప్రజలుతీసుకోవడానికి భయపడడం జరుగుచేకదా! వర్షాకాలంగుల కంటే రిలీఫ్వరులో హెచ్చుకేస్లు కానవచ్చును. కంటింజెంటు ఎంతవరకు సద్వినియోగ మౌతున్నదో దేమునికే ఎరుక. డాక్టరువారుగూడ అంటుంటారు "నన్ను మారిస్తేగదా నేనేమిచేసేది" అని. డి. యం. ఓ. గారు వెంటనే వీరికి శ్రీహరికోట కంటే ఉత్తమప్రదేశం చూపిస్తే మంచిది.

ఎలిమెంటరీస్కూలు.

ఇక్కడ హైయ్యర్ ఎలిమెంటరీస్కూలున్నది. 180 మంది బాలురున్నారు. 5 గురు టీచర్లున్నారు. ఇందులో 40 మంది మహమ్మదీయబాలురున్నారు. నూలాపేట, వెంకటగిరి, గూడూరు, నెల్లూరు, కావలి, బుచ్చిరెడ్డిపాళెం, కందుకూరు, కనిగిరి, ఆత్మకూరు ప్రదేశాల్లో హైస్కూళ్లున్నవి. వీటిలో రెండుదప్ప తక్కిన వన్నియు బోర్డువారివే. ఈతాలూకా సెంటర్‌లో హైస్కూలు లేకపోవడం చాలా అన్యాయము. ఈ తాలూకా బోర్డు మెంబరుగారైన బొల్లు చెంచునరసింహంగారుగూడ కొంత గుయి గుయి అన్నారుగాని పాపం, సదా అబ్బాయినాయుడుగారి కనుసన్నల మెలగుతున్నందున వీరిమాట బోర్డువారు జమాఖర్చు చేయటంలే.

మహమ్మదీయ స్కూలు.

ఇచ్చట మహమ్మదీయబాలుర స్కూలొకటి పీర్లచావిటిలో పెట్టబడియుండినట్లు ఇంకా కొన్ని దాఖలాలున్నవి. ఇక్కడ ఇదివరకు టీచరుగా షేకు బుడన్‌సాహెబ్ అనువారుండిరి. వీరికాలంలో 40 మంది మహమ్మదీయబాలురు చదువుచుండిరి. వీరు ట్రెయినింగు కాలేదని వీరిని తీసివేసి ఈ గ్రామస్థుడున్నూ, ట్రెయినింగు అయిన ఖాదర్‌మస్తాన్ అనువారిని టీచరుగ ఏర్పరచిరి. వీరి హయాంలో చదువుచెప్పడం పూజ్యమైనందున పిల్లల పంపడం మానుకొన్నారు. టీచరు పిలవడం మానుకొన్నారు. రానురాను స్కూలు తెరవడమే మానుకొంటూవచ్చి యిప్పటికి షుమారు 6 మాసాలుగా స్కూలు క్లోజ్ చేసినాడు బడి కాళ్లకు తీయటంలేదు. టీచరుజీతం, ఇంటిబాడుగ, కంటింజెంటు యథాప్రకారం బోర్డువారి లెక్కనుండి ఖర్చుపడుతున్నవి. టీచరు వాడడంలో పిల్లలు రావడంలేదనియు, కాబట్టి ఈస్కూలును ఎత్తివేసి హైయ్యర్ ఎలిమెంటరి స్కూలులో కలిపి మహమ్మదీయ టీచరును అక్కడ వేసి

పెనుబర్తి వార్తలు

(ఒక విలేఖరి.)

ఈ యూనియన్లో బోర్డుస్కూలు సుమారు 12 సంగాగా ఏకవృత్తాంత పక్యంగా కొండా వెంచెలురెడ్డిగారి ఉపాధ్యాయత్వముక్రింద విద్యా సూన్యముగా జరుగుచున్నది. రెడ్డిగారియందు కొందరికి అభిమానమున్నదిగాని వీరి బోధనాపద్ధతియందు అభిమానం సున్న. ఇక్కడకు రెండుమైళ్లలో నుండు రాంపూరు వీరికాపురం. ప్రతిపూట వెళ్లి వస్తుంటూ పోవడం కష్టమేగా! ఈ యుపాధ్యాయులవారికి ద్వాదశ వర్షాలుగా ట్రాన్సుఫరు లేనందున విద్యావిధానం జాజాట కృశించి పోతున్నది. ఇప్పటికి రెండు మాసాలనాడు వైస్ ప్రెసిడెంటుగారు, డి. ఇ. ఒ. గారువచ్చి దర్శిస్తే పిల్లలు 8 మంది ఉన్నారు. స్కూలు స్థితిగతులు కను క్కోవడాని కింతకంటె నిదర్శనం కావాలెనా? మా ఫిర్కా బోర్డుమెంబరు నిరంతరమైన ప్రజాపతినిధి. కాని వారి సర్కిల్లోఉండే స్కూళ్లను దర్శించి సైక్రావాస్తేగా ఉండేది! ప్రెసిడెంటుగారి దివ్యదర్శనం తన ఎస్టేటు కాపాడుకోవటానికే కానరాదే, మేమెందుకు ఆశించడం! ఓ జస్టీసు పక్షమా ఇకనైనా తెరమరుగుకు పోయి మమ్ముద్ధరించరా దా?

పాలన్‌గర్ జమీందారు పరాభవము.

చండా డిప్యూటి కవిూషనరుగారు పాలన్‌గర్ జమీలోనికిపోగా, అక్రమ ప్రవేశం గావించినారని జమిందారుగారు నోటీసిచ్చారు. కవిూషనరుగారు వెంటనే యీ నోటీసునుగురించి ప్రభుత్వంవారికి తెలియపరచెను. ప్రభుత్వంవారు విచారణగావించి, జమిందారు చర్య రాజద్రోహకరమైనదనిచెప్పి జమిందారును జాగ్రత్తయ యని వార్నింగు యిచ్చిరి.

వెడితే బాగుంటదని బోర్డుకువ్రాసినాడనియు ఏఉత్తర్వులు రాలేదు నేనేమి చేసెదననియు వాడుతున్నాడట. ఈస్కూలు అధోగతి బట్టటానికి కారణం ఈటీచరు వల్లనే నంటారు. ఈటీచరు యీగ్రామస్థుడైనందున ఎవ్వరు పల్కలేకున్నారు. వీరినెక్కడికైన మార్చి మరొకరిని యిక్కడకు పంపడం అవసరమంటారు గ్రామస్థులు. ఈతాలూకాకు సంబంధించిన బోర్డు మెంబర్లెవరైనా యితర పనిమీద వచ్చినప్పుడైనా యీలాటి సంస్థలవైపుగం చూడకపోవటం యీ జిల్లాకు బట్టినదురదృష్టం. యీజస్టీసు ప్రెసిడెంటు మారిన వాడుగాని యీ స్కూల్లు బాగుపడవు. మా చెంచునరిసింహంగారు నర్సారెడ్డిగారి బుద్ధిగూడ మారుస్తున్నట్లు మాచనలగుపడుతున్నవి. అస్తమయమయ్యే జస్టీసు ప్రభ కెందుకు వెంకీస్రేసు ఖరాబు కావడమని యీ యూనియన్లో అనుకొంటున్నారు.

క్లబ్బు

పెనుబర్తి అధికారులు క్లబ్బునొకదానిని పబ్లిక్ డొనేషన్లతో కట్టించారు. అది ప్రస్తుతం హెడ్ గుమాస్తాగారి కాపురానికి సద్వినియోగ మౌతున్నది. తమాషాయీదాయనివారున్నూ తక్కిన ఉద్యోగస్థులు దీన్ని తియగా రీడింగురూముగా మారిస్తే మంచిదని పౌరుల కోరిక.

సింహపురి వ్యాయామ మండలి నివేదిక

పైమండలి నివేదికను అందుకొంటిమి. యీ సంస్థ 2-6-1931 తేదిన స్థాపింపబడి దిన దినాభివృద్ధిచెంది యితర మండలీయులకు ఆదర్శప్రాయముగ నున్నది. రాజకీయములందు ఐక్యము పుచ్చుకొనక, శరీర దార్ఢ్యమును ఆరోగ్యమును సభ్యుల యందు పెంపొందించుటయే యీసంస్థ ముఖ్యోద్దేశము. ఇందు జాతీయ వ్యాయామములు, కర్ర, కత్తి పనులు నేర్పబడుచున్నవి. సూర్యనమస్కారములు, బాహుస్మృతి విద్య విద్యార్థుల యందభిరుచి కల్గించి యొక్కువమందిని ఆకర్షింపకల్గెను. యీ మండలికి స్వంత భవనముగాని, స్థలముగాని లేక రు 2 ల కొకస్థలమును బాడుగకు తీసుకొనినటుల తెలియుచున్నది. 1931-32 లో 16 మంది సభ్యులను, 32-33 లో 34 గురును, 33-34 లో 44 గురును, 34-35 లో 46 గురు సభ్యులును వుండిరి. ఆదాయ వ్యయపట్టిక యీ సంస్థ ఆర్థికముగ కొంతవడి యున్నదని తెల్పుచున్నది. మండలీయులు తగు ప్రోత్సాహము నిచ్చి సహాయము చేసినచో యీసంస్థ రాష్ట్రమున కంతటికిని వన్నె తేగలదని మా ఆశయము.

పొగాకుపై పన్ను

పొగాకుచే చేయబడు సరకులపై పన్నును విధించుటకు మద్రాసు ప్రభుత్వమువారిచే నొక బిల్లు రాబోవు శాసనసభయందు ప్రవేశ పెట్టబడును.

అఖిలభారత కాంగ్రెసు కమిటీ సభ.

రాజేంద్రబాబు మద్రాసు ఆగమనము.

15,16 తేదులలో అఖిలభారత కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గ సమావేశము మద్రాసునందు జరుగును. 14 తేదీ గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో అధ్యక్షులు బాబు రాజేంద్ర ప్రసాద్ గారు మద్రాసు చేరుదురు. శ్రీ దేశోద్ధారక నాగేశ్వరరావుగారి అతిథులుగ "శ్రీబాగ్" లో నుందురు. కార్య నిర్వాహక వర్గ సమావేశం శ్రీబాగ్‌లో జరుగును.

అఖిల భారత కాంగ్రెసు సంఘము 17,18 తేదులలో కాంగ్రెసు భవనమున జరుగును.

ప్రశంస

ఇదివరలో తమ కౌండిన్య సుఖవిరేచన తైలం మాకు 3సీసాలు పంపియుంటిరి. అవిచాల బాగుగా పనిచేసినవి. కనుక యీజాబుచూచిన వెంటనే 12 సీసాలు పోస్టుద్వారా పంప వేడెదను.

వడ్డిపాటి హనుమయ్య,

20 తూలాదులుగల సీసా 1 కి వెల 4 అణాలు తపాల ఖర్చులు ప్రత్యేకము.

కౌండిన్య డిపో,

భరద్వాజనిలయం, కృష్ణాపురం
కోడంబాకంపోస్టు, మద్రాసు.

గూడూరు హరిజన సీటు మార్పుటకు వీలులేదు.

గూడూరు డివిజనుకు డిలిమిటేషన్ కమిటీవారు ఒక హరిజనసీటును యిచ్చియుండిరి. అప్పటినుండి కావలి డివిజనుకు మార్చవలయునని ఆందోళన సలుపబడి, ప్రభుత్వమువారికి విన్నపములు పంపుకొనబడెను. కొన్ని డిలిమిటేషన్ కమిటీవారు తమ రెండవ నివేదికయందు యిటుల మార్పుటకు వీలులేదని తెల్పిరి.

* * *

బోడవాడ గ్రామ రైతుల దుస్థితి.

యీ గ్రామం వెంకటగిరి ఎస్టేటు, మార్కెల్లాపూరు తాలూకాలో నున్నది. యీ గ్రామం చెర్వు 60, 70 సం॥ క్రింద నిర్మింపబడెను. మరమ్మతు వగైరాలు లేక చాల అపాయకర స్థితిలోనున్నది. పంటలు సరిగ పండుటలేదు. రైతుల ఋణగ్రస్థత మితిమీరి పోవుచున్నది. ఇచ్చట కంచె పెంపకములు అన్ని గ్రామాలకన్న జాస్తి.

—ఒక రైతు.

దివి తాలూకా జమీన్ రైతు స్థాయి సంఘసభ.

20 తేది చల్లపల్లిలో

20-10-35 తేదీ సాయంకాలం 3 గంటలకు లోకల్ ఫండు సత్రంలో స్థాయిసంఘ సమావేశం జరుగును. కాన సభ్యులెల్లరు రా ప్రార్థితులు.

విషయములు.

1 యీస్టుర్యాంకు కాలువ సాగు భూముల నజరానా విషయము.

2 దక్షిణ యిండియా ఫెడరేషన్ రైతు సంఘంవారి కనీసపు కోర్కెలు చదువుట.

3 19-6-35 తేదీ పొన్నూరులో మహాసభలో జరిగిన 35 తీర్మానం ప్రకారం శ్రీ రాజాగారితో రైతుల విషయమై మాట్లాడుటకు ఉపసంఘమును నియమించుట.

4 సంఘాభివృద్ధికి కార్యక్రమం.

4 యితరములు

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య
కార్యదర్శి

మసూశాదిసుగంధతైలము

తలమెరుగునకు వుపయోగించుకొన్న పార్శ్వపుతలనొప్పి కండ్లుమంటలు చిరకాలముండి బాధించు తల నొప్పులను నివారించి వెంట్రుకలను కుచ్చుల వలె పెంచును.

4 ఔన్సుల సీసా రు .0—8—0.

తిమిరభాస్కరాంజనము

కండ్లకు కాటుకగా నుపయోగించిన మసకలు రేచీకటి, తిమిరములు, నీరుకారుట (క్యాటరాక్ట్) మాపు వకటి రెండుగా కనుపడుట మొదలగు మాపునకు సంబంధించిన కంటి వ్యాధులను పోగొట్టును.

విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల,
హెడ్డాఫీసు బ్రాంచి
కోవూరు. ట్రంకురోడ్డు, నెల్లూరు.

నా సంచారములోని విశేషాలు

(రామా నాయుడు.)

ఆల్తూరుపాడు.

అధికారం లేనియిండ్ల సోదా

కొల్లు కాలువుబ్బయ్యశెట్టి యింటిని 24 తేది సాయింత్రం 8 గంటలకు వెంకటగిరి యెస్టేటు డిప్టీ తహసీలుదారు వీరభద్రయ్య వగైరాలు సోదాచూచి నారట. భూమిలో పాతియున్న పాతరూకమ్ము— పాతదంతె 1, కొండ్లు 2, వీటిని ఆయింట్లోనుండి తెచ్చి మనవలు స్వాధీనముచేసి పోయినట్లు గ్రామంలో చెప్పారు. తమకు అధికారము లేకనే యిండ్లలోదూరి సోదాచూడడం అక్రమము. ఈలాటివి ప్రతిరోజు ఎస్టేటునౌకర్లు చేయుచు చేయుచున్నారు. అడిగేవారెవరు?

కంచె తకరారు.

కంచెల గ్రామస్థులు మామూలుగా తీసుకొను చున్నారు. వీనిలో యెస్టేటుపార్టీకి చెందిన కొందరు పాపిరెడ్డి వగైరాలు పశువులమాత్రము గ్రామ కంచెలలో మేపుకొనుచూ పుల్లరిమాత్రము గ్రామస్థులకు చెల్లించటం లేదట. ఇది యెస్టేటు తహసీలుదారు వత్తాసుతో జరుగుచున్నదని చెప్పుచున్నారు.

తిర్థంపాడు

గోవిందురెడ్డి అరెస్టువారంటు

గోవిందురెడ్డి చిత్తూరుజిల్లాలో ఎకడో బాకీ యుంటే అతనివల్ల యెస్టేటువారు లోపాయికారీ అరేంజిమెంటు చేసుకొని నిరంతరం గోవిందురెడ్డిగారికి అరెస్టువారంటు పెట్టి శైట కాలు మెదపకుండా చేయుచున్నారు. ఇందువల్ల యితనికి సేద్యము సైతము చాలా నష్టమైనది.

కంచ తకరారు

గ్రామ కంచెలు మామూలుగా గ్రామస్థులు దరఖాస్తులు పెట్టుకొని తెచ్చుటయు, ఈకంచెలలో యెస్టేటు నౌకరుగాయుండే వేముల నారణప్ప నాయుడు వగైరాలు మేపుకొనుచూ పుల్లరి మాత్రము కట్టకుండా బాధించుచున్నారు. గత మూడు ఫసలీలతాలూకా పుల్లరి గ్రామస్థులకు షుమారు రు 70 లు చెల్లించవలెనట. యెస్టేటు తహసీలుదారుతో గత సంవత్సరము చెప్పుకోగా వారిబాపు తాను జమాలుచేసి యిస్తానని, ఈ సంవత్సరం అడుగగా తనకు తెలియదనియు, పూర్తి కంచెపుల్లరి యెస్టేటుకు చెల్లించవలసినదనియు చెప్పినాడట. ఎస్టేటు తహసీలుదారు ఈతాలూకాలో చేయు దుండగాలు వర్ణింప తరముగాదు. సదా గిల్లికజ్జాలు తెచ్చుటకే యితను ప్రయత్నించుచున్నాడు. దివాను లేనికారణంతో వరీ యితనిజోరు చెప్ప శక్యంగాకున్నది.

పందులబాధ

పందులు, జింకలు పైర్లకు చేయు చెరుపు చెప్ప శక్యంకాదు. ఈచిన్న గ్రామములో షుమారు 60 మంది పంటకు వచ్చిన సజ్జ, రాగి పైర్లకొరకు పందుల కాపుదారికి ప్రతిరాత్రి కాపుదారీ చేయుచున్నారు. ఇట్లున్నను చాలా భాగంపైర్లు చెడిపినవి. స్వంతదారులు లేనివారలు రాత్రి కాపుదారికి కూలియిచ్చి మనుష్యుల బంపుచున్నారు నేను ఈరోజు స్వయముగా యీ బాధను చూచినాను. జింకలు లేతపైర్లను మేయుచున్నవని చెప్పుచున్నారు. వీటిని కొట్టినచో యెస్టేటువారు కేసులు పెట్టెదరను భయముచేతనే పోవుచున్నారు. ఈసమయమున కలెక్టరు వారు డిప్టీ తహసీలుదారుని ద్వారా పైవిషయాల విచారించి తగు కట్టుదిట్టములు చేయుట అవసరము.

భారత నావికులయెడ ద్వేషము.

ఆంగ్ల దేశమునందలి కొన్ని రేవుపట్టణములలో భారతజాతికి చెందినవారియెడల ద్వేషము పెరుగుచుండుటచే భారత నావికులకు చాల కష్టములు కలుగుచున్నవి. వీరిలో చాలమంది మహమ్మదీయులు ఆంగ్ల స్త్రీలను వివాహము చేసికొనినవారు. రంగు జాతులవారిని పనులలో చేర్చుకొనరాదని ట్రేడ్ యూనియనుల వారుగూడ ఆందోళన సల్పుచున్నారు.

నిరుద్యోగ భీమావలన కలుగు లాభములు యితర బ్రిటిషు పౌరులకు వలె భారత నావికులకును చెందవలసియున్నప్పటికి, వారికి బ్రిటిషు పౌరులకు గల హోదా కలదని ఋజువు చేయలేక పోవుటచేతనో, లేక జన్మ పత్రములను చూపలేక పోవుటచేతనో యీ లాభములు వారికి యివ్వబడుటలేదు.

నల్లకూలీలు తెల్లకూలీలకు పోటీ పడుచున్నారను కారణమున, నల్లవారికి యాటంకములు కల్పించ బడుచున్నవి.

అమెరికాలో గూడ నీవర్ణ ద్వేషము విపరీతముగ నున్నది దీనికి నీగ్రోలయెడ జూపబడుచుండు లించింగులవంటి అపచారములే ప్రబల నిదర్శనములు. వర్ణభేదమును పాటించుట దక్షిణాఫ్రికాలో పరిపాటియైనట్లు బ్రిటిషు సామ్రాజ్యములో మరెచ్చటను లేదు. ప్రపంచమంతట నల్లవారున్న చోట్లెల్ల యీ ద్వేషము ప్రబలుచున్నది.

కొలది దినముల క్రిందటనే లండను యూనివర్సిటీలో శిక్షణము గరపుచున్న యిద్దరు విద్యార్థులు లండను బయటనున్న ఒక కొలనులో ఈదుటకు పోయినప్పుడు వారు నల్లవారను కారణమున ఆటంకపరుప బడినట్లు ప్రకటింపబడెను.

కాన భారతీయుల పట్ల జూపబడు ద్వేషమును గురించి రాబోవు భారత శాసన సభయందు తగు ఆందోళన శాసనసభ్యులు జరుపవలసియున్నది.

స్కూలు.

ఇచ్చట బోర్డుస్కూలు మూని సంవత్సరము కావస్తున్నది. ఇంటిబాడుగ గత ఆగస్టుమొదలు ముట్టలేదట. ఉపాధ్యాయుని జీతం సక్రమంగా చెముట్టుచున్నట్టున్నది. యెస్టేటువారే జిల్లాబోర్డువారు కావటం మూలాన వలపాడి తనంతో ఈ స్కూలు తీసుచెట్టినారు. ఇక్కడ శేరగపల్లి వెంకటసుబ్బయ్య అనువారు ప్రైవేటు స్కూలు పెట్టి చదువు చెపుతున్నారు. ఈగతి బట్టినది జిల్లాబోర్డు పాలనా విధానము.

పర్లాకిమిడి తాలూకానుండి 188 జమాయిషీ గ్రామములు క్రొత్త ఒరిస్సాలో చేరినటుల తెలియుచున్నది.

ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడు

8, తంబుచెట్టివీధి, మదరాసు

అభివృద్ధి

చేసినవ్యాపారము	రు. 27,00,000
పూర్తి చేసిన వ్యాపారము ...	,, 20,00,000
దాదాపు ఆస్తులు ...	,, 2,00,000
గవర్నమెంటు హామీదాలపెట్టుబడి	,, 95,000
చెల్లించిన క్లయిములు (ఇండస్ట్రియల్) స్కీములు.	,, 2,50,000

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని ఆక్చ్యుయరీ శ్రీ. బి. మాధవగారు ప్రశంసించి యున్నారు.

ధారాళమైన కమీషను వేతనముపై పలుకుబడిగల. ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఏ. గుప్త,

మేనేజింగు ఏజంటు.




నమ్మకమైన నగల వర్తకులు

గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు,

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగ నున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. వివిధరకముల కమలములతో నగలు తయారు చేసియివ్వబడును.



గౌనియాధాతుపుష్టిమాత్రలు

బలవర్ధక ఔషధములలో మిక్కిలి శ్రేష్టమైనది. అమోఘ వీర్యములగు మూలికలచేతను, లోహములచేతను ప్రశస్తములైన ఓషధితతులచేతను తయారు చేయబడిన ఔషధరాజము. ఇయ్యది రక్తమును వృద్ధిపరచి నరములకు పటుత్వమునిచ్చును. రతియందు శీఘ్రస్ఖలనమును మాన్పును. బలహీనబడిన ఇంద్రియమును గట్టిపరచుటలో దీనికి సాటియైనది మరియొకటిలేదు. ధాతుపుష్టి కలిగించును. దీనిని సేవించిన పురుషులకు ఆనందమును స్త్రీలకు ప్రీతియును కలుగును. వీర్యస్తంభనమునకు పురుషులు ఉదయము సాయంత్రము భోజనమునకు ముందు ఒక్కొక్క మాత్రను సేవించిన యెడల ఆశ్చర్యకరముగ చేయును. 6 మాత్రలుగల సీసా 1—4—0.

సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ ఖాదర్,

యూనానీ మెడికల్ హాలు, నెల్లూరు.

జిల్లా బోర్డు యెన్నికలు

చిత్తూరు జిల్లా కాంగ్రెసుకమిటీ నివేదిక

కట్టమంచి రామలింగారెడ్డిగారి విన్నపము.

క్షేమహితులకు వందనపూర్వకముగ చేయు విజ్ఞాపనము:—

ఇప్పుడు జరుగనున్న డిస్ట్రిక్టుబోర్డు యెలెక్షనులకు కాంగ్రెసు నాయకుల ఆజ్ఞానుసారము కాంగ్రెసుక్యాండిడేటులను నిలుపదలచినది. మహానీయులు త్యాగనాయకులును, రాజనీతి నిపుణులును అయిన కాంగ్రెసునాయకులు చేసిన యీ నిర్ణయమును తాముపాటించి తమసర్కిలునకు నిలుపబడియుండు కాంగ్రెసు అభ్యర్థికి మీరు ఓట్లను పుంఖానుపుంఖముగ చేయవలెనని నా యొక్క మనవి. దేశముయొక్క బలమును, కీర్తిని, జనులయొక్క పురోభివృద్ధిని పెంపొందించు మతములవారు కాంగ్రెసునాయకులనుట జగద్విదితము. ఇతరములైన తుచ్ఛకోరికలతో నడచువారు కారు. తాము దేశభక్తిమై నా యీ విన్నపమును ఆలకించి ఆదరింతురుగాక.

కొందరివిషయములైనను గమనింపుడు. కాంగ్రెసుయొక్క చరిత్రయేమి? దానికిని, తద్విరోధులకును, తదితర పార్టీలకును వుండు తారతమ్యము యేలాగుననో యోచించుడు తారతమ్యమట్లుండగా! యిదివరకు అట్టికాంగ్రెసునకు సహాయ్యము చేసిన మనదేశస్థులు యేకముఖముగ ఒకే సైన్యమట్లు నడుచువారని గవర్నమెంటువారు యెంచి మనలను గౌరవింపకుందురా? అట్లు మహాసంస్థతో సైకమత్యము లేనిచో భిన్నులమై చిల్లర చిల్లర ఖండములుగ చేయింపబడినట్లయితే మన దేశముయొక్క గతియేమి? దేశము అథోగతికి పోవుచుండిన యెడల మనకుగలుగు లాభమేమి? గౌరవమేమి?

కాంగ్రెసువారలు జిల్లాబోర్డుల కేల ప్రవేశింపవలెనని కొందరు ప్రశ్నచేయుచున్నారట! ఒకటి. దేశనాయకులకంటె రాజనీతిలో వీరు యెక్కువ సమర్థులా? వారికంటె వీరెక్కువ తెలివియు దేశభక్తియు కలిగిన వారైనచో ఎందుకు వారివలెనే వీరును కాంగ్రెసువంటి బలాఢ్యమైన అఖిలదేశీయ సంస్థను నిర్మింపరాదు? వారివారి మూలలలో గుసగుసలాడుచుందురేని, అదితేటో నాటకమైన మహామంత్రములు వా? కాదు. డిస్ట్రిక్టుబోర్డులలో కాంగ్రెసు ప్రవేశింపరాదని చెప్పుటకు వీరికేమిహక్కు? కాంగ్రెసుయొక్క కార్యములను నిర్ధారణచేయుట కాంగ్రెసు మెంబర్లకును నాయకులకును చెందినది. కాంగ్రెసు యింతవరకు రావచ్చును. దీనిని మించి రాకూడదని ఆదేశించుటకంతటి మహానీయులా వీరు? దేశభక్తి, ధైర్యము, త్యాగము, ప్రజాసేవానిరతత్వము ప్రకటించి భూమండలమందంతటను మన దేశమునకు ఖ్యాతితెచ్చిన కాంగ్రెసు జిల్లాబోర్డులలో ప్రవేశించుట తగ్గాతలేనిదా! దేశమున కపకీర్తి తెచ్చిన పార్టీలకు చేరినవారు మాత్రమేనా, అందులో కదలకుండ దగినవారు? కాంగ్రెసు శిక్షకు బద్ధులైనవారిచే నడుపబడు పరిపాలనము న్యాయమార్గముల ననుసరించుటయందును, ధర్మగుణమునందును, ప్రజాహిత చర్యయందును, యితరపార్టీలకంటె శ్రేష్ఠతరముగ నుండునని యెంచుట అతిశయోక్తియా? సహజమైన యథార్థమా? మీరే యోచించుడు.

ఈ వితండావాదులు "కాంగ్రెసు లోకలు బోర్డులకు రాకూడదు. మదరాసు కౌన్సిలునకు, ఢిల్లీ అసెంబ్లీకి పోవలసినది", అని గుసగుస ఆక్షేపణ చేయుచున్నారట కే? అది త్రికరణశుద్ధిగ చేయునదియా? తాత్కాలిక ప్రయోజనార్థము పెట్టబడిన వేషమా? అదినిజమైనచో వీరును వీరి పార్టీలును కాంగ్రెసువారు అసెంబ్లీకిని, కౌన్సిలుకును నిలిచినపుడు విరోధింపకుందురా? సమయము దొరికినపుడెల్ల యిదివరలో విరోధించియుండలేదా? అప్పుడీబూటకతత్వ మెక్కడపోయెను? అట్టి కౌన్సిలు అసెంబ్లీల యెలెక్షనులు వచ్చినపుడు వీరలేమందురనగా, "అయ్యో! కాంగ్రెసు పరమపావనమయిన సంస్థ, ఈ లౌకిక వ్యవహారము దానికెందుకు? కైలాసమో వైకుంఠమో యిత్యాది పరమపదములకు పోయిన బాగుండును." అపాయభూయిష్టుల మాయావాదములకు మేర యెక్కడిది!

భిన్నభిన్నములుగ నుండు జాతి ముందునకు రాలేదు. ముక్కముక్కలుగనుండు దేశము స్వరాజ్యమును బడయలేదు. దేశము అఖండముగను జాతి యేకముగను ఉండిన పరరాజ్యములవారు గౌరవింతురు. స్వరాజ్యమును సంపాదింపవచ్చును. అట్టి యేకముఖత్వము కుదరవలెనన్న మనయొక్క వానిపస్థితిలో ప్రజాధీనములైన అన్ని సంస్థలును ఒక్క దేశీయమహాసంస్థకు అంగములట్లుండి పనిచేయవలయును. అట్టి మహాసంస్థ యీ దేశములో నుండునది ఒకటియే కాంగ్రెసు. ఇదియే అన్ని సంస్థలను వశముచేసుకోవలెనను కాంగ్రెసు ప్రయత్నములకు మూలకారణము. జాత్యభిమానముగల యే హైందవుడును యీసిద్ధాంతము నతిక్రమింపడు.

నేను తిరువెళ్ళూరియందు జరిగిన మహాసభలో కాంగ్రెసుయొక్క ముఖ్యోద్దేశ్యము రైతులయొక్కయు, గ్రామములయొక్కయు, భారములను బాధలనుతగ్గించి సౌకర్యములను నేర్పాటుచేయుటయని వివరించినాను. రైతులపరముగ చేయవలసిన ముఖ్యక్రియలెవ్వియనగా (1) పన్నుల భారము తగ్గించుట (2) నీటిపారుదల చార్జీలను నేలపన్ను నుండి ప్రత్యేకించువారిని తగ్గించుట. (3) జమీన్దారీ రైతులకుండు యిబ్బందులు తొలగించుట, యిత్యాదులు. యింక గ్రామము మొత్తమునకు చేయవలసినది వారు చెల్లించే పన్నుల్లలో నూటికింతయని నిశ్చయముగ ప్రత్యేక గ్రామఫండును ఏర్పరచి దానికి జమకట్టుట. మహాత్మ గాంధిగారు గ్రామోద్ధరణ కార్యమునకు పూనుకొన్న పిమ్మట తాము గ్రామస్థులపై దయగలవారని చూపుటకుగాను యావద్భారత దేశమునకును ఒక్క కోటి రూపాయలు సర్కారు యీ సంవత్సరమునకు మాత్రము బడ్జెట్టు చేసినారు. నే చెప్పినట్టి పద్ధతి జారీకొచ్చినయెడల యిట్టి బిచ్చముతో పనిలేదు. ప్రతి గ్రామములోను యేటేట గ్రామఫండునకై కొంతజమ కట్టబడి గ్రామస్థుల సర్వకార్యములకు వినియోగ్యకరమగును. ఈ కార్యము లేవి చేసినను సర్కారువారి ఆదాయము తగ్గిపోవును. దానిని భర్తీచేయుటకు సర్కారుయొక్క వ్యయమునైనను తగ్గించవలయును లేదా రైతులపై ఏదట్టి కొంత పన్నులనైనను విధించవలయును. అట్లు చేయజాలరితిమేని మంత్రులకును గవర్నమెంటునకు సంఘర్షణము తప్పదు. మంత్రులు ప్రధాన పర్యాయము రాజీనామా నియ్యవలసివచ్చును లేదా కాంగ్రెసు మెజారిటీ యుండే కౌన్సిలును రద్దుచేసి క్రొత్తయెన్నికలను జరుపుదురు. దీనికంతయు భయపడక ప్రజల పరముగ పనిచేయు సంస్థ కాంగ్రెసుతప్ప యింకేదైనాగలదా? యోచింపుడు. ఇప్పుడుండు వైపరీత్య మేమనగా ప్రజాబల ముండువారు ప్రభుత్వములో లేరు. ప్రభుత్వములో నుండువారు సుస్థిరమైన ప్రజాబలము లేనివారు. కాబట్టి ప్రజాబలమువారి వశముగ అన్ని రాజ్యాంగములను మీరు సమర్పించితిరేని అదియే రాజ్యాంగశ్రేయస్కరము. కాంగ్రెసు వశముచేయుట యనగా ప్రజలైన మీయొక్క వశముచేసికొనుటయే గదా? ఒక్కచోట బలము, ఒక్కచోట దుర్బలముగానుండు పార్టీచే రైతులసమస్య నివారింపబడదు. అన్నివిధముల అన్నిస్థలముల బలాఢ్యమైన సంస్థయని యేర్పడితేగాని గవర్నమెంటువారు కాంగ్రెసువారి కార్యక్రమమును పాటింపరు. కాంగ్రెసు అట్టి బలవంతమని నిరూపించు భారము భాగ్యము మీది. నిరూపించి రైతుల రక్షింపుడు.

ఇంక, అన్నియు తెలిసిన మీకు యెక్కువ చెప్పవలయునా? మొన్న మొన్న నడచిన అసెంబ్లీ, కౌన్సిలు యెన్నికలలో మీదేశభక్తిని ధైర్యముతో ప్రకటించితిరి. ఇప్పుడును అదేరీతి మీరు కాంగ్రెసు నుద్ధరింపక పోయితిరేని సర్కారువారు, ఇదిచంచలమైన మనస్సుగలజాతి, పట్టుదలయు ధైర్యశీలములేనిది, దీనిప్రతిజ్ఞలను, ప్రతాపములను పాటింపనేల? అని మనలను చులకనగా చూచి వాపోవరా? మొన్న మొన్న కాంగ్రెసు నుద్ధరించి నేడు దిగవిడిచితిరేని, యేమీ. యింతలో కాంగ్రెసునకు అదృష్టముపోయెనా? మనకు మతిపోయెను? అని యెల్ల రనుకొనరా?

భారతీయులారా! మనపూర్వీకుల గొప్పతనమును స్మరింపుడు. ఇప్పటి మన హీనస్థితిగమనింపుడు మహాత్మ గాంధీగారు సృష్టించి వెలిగించిన మహాజాతీయతా నవీనదీపశిఖలను పోషించి, మనల నావరించి యుండు అంధకారమును సంపూర్ణముగ పోగొట్టి నంతటి మహాజగజ్జ్యోతిగా పరిణమించునట్లు చేయుడు. అల్పసూల్పములకై యిప్పుడు కాంగ్రెసుచే మనకు చేకూరియుండు కీర్తిని, జాతీయబలమును క్షయరోగము పాలగునట్లు చేయకుడు. కాంగ్రెసు అభ్యర్థులకు సంపూర్ణ సహాయముచేసి దేశధర్మమును నిర్వహించి కృతార్థులగుడు.

"కార్యాతురుల కెంగు కల రూపు చెప్పిన అధికమతులు దాని నాదరింత్రు"— (భారతము)

కాంగ్రెసు అభ్యర్థులకే తమ వోట్లు దయచేయండి. ఎలెక్షను తేది 28—10—35

నకలు మందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధనాశని.

అమృతాంజనము



అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల నున్నను, వాయుపోటులను, కాపును పార్శ్వపు నొప్పుల బాధలను, పోట్ల పోగొట్టును, తేళ్లకుట్ల ఛేదించును, వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

ఆంధ్రదేశమందు నాడీపరీక్షయందు ప్రఖ్యాతియు, స్వర్ణపతక బహుమానములను బడసిన

డాక్టర్. సి. ఎ. కె. చార్యగారి



ధాతుబల:— ఇంద్రియ పటుత్వమును, మంచి ఉత్సాహశక్తిని కలిగించును.
6 ఔన్సుల సీసా రు 1—8—0.

తాపగళ:— సర్వ జ్వరములను త్వరలో తగ్గించుటయందు అమూల్యమైనది.
(రిజిష్టర్డు) 80 మాత్రలుసీసా రు 1—4—0.

శూల గజకేసరి:— శీర్ణములకు కడుపునొప్పి వ్యాధులచే కృశించువారలకు త్వరలో ఆరోగ్యము ను చేకూర్చునది.
(రిజిష్టర్డు) 80 మాత్రల సీసా రు 2—12—0.

టి. తిరుమల ఆయుర్వేదిక్ ఫార్మసీ,
చిలకపాడు, ముద్దులూరుపోస్టు, గుంటూరుజిల్లా.

ఖద్దరే ఋణ విముక్తికి మార్గము.

ఈనెల 3-వ తేదీన బెజవాడయందు గాంధిగారి జయంత్యుత్సవ సందర్భమున జరిగిన మహాసభయందు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు "ఖద్దరు - గృహపరిశ్రమలు" అను విషయమును గురించి చెప్పుచు ఖద్దరు ఉద్యమము గ్రామ ఋణవిముక్తికి మార్గమని వుద్బోధించిరి.

"ఖద్దరు ఉద్యమముపుట్టి 15సం॥లయి నప్పటికిని, యింకను ప్రజలు ఖద్దరు యొక్క ఆవశ్యకతను ఉపయోగమును గురించి ప్రశ్నించుట ఆశ్చర్యము కలిగించుచున్నదనియు, గుడ్డల విషయంలో పాశ్చాత్య వ్యామోహమువలన, గ్రామములలోని వారల పనిపాటలు నశించి మన దేశములోని ప్రతి రాగిడబ్బును విదేశములకు పోవుచున్నదనియు బిడ్డకు వాయుస్పర్శన కలిగినది మొదలు జీవితాంతమువరకు విదేశ వస్తువులతోనే జీవనమై యున్నదనియు, ఖద్దరు మూలమున రోజుకు 6 పైసలు వచ్చిన యేమి లాభమని కొందరి ప్రశించుచున్నారనియు, క్షామదేవత తాండవమాడు దేశములో మనిషికి 6 పైసలనిన నెలకు హిందూదేశంలో 35 కోట్ల రూపాయల ధనమును అరికట్టవచ్చుననియు. పెడసనగల్లు గ్రామములో రైతులు ఖద్దరుత్పత్తి మొదలుపెట్టిన తర్వాత వారి అప్పులను తీర్చుకొని యిప్పుడు సుఖంగా జీవనం జేయుచున్నారనియు అన్ని గ్రామాలవారు ఖద్దరును అవలంబించినయెడల దేశానికి ఆర్థిక విముక్తి కలుగుననియు తెలియజెప్పిరి.

ఇంద్రియసంజీవినీవటి

స్త్రీవాంఛ లేనివారికి, యౌవనముపోయినవారికి, శుక్లనష్టము మొదలగు వ్యాధులచే వీర్యము పల్చనైనవారికి, స్త్రీల, కుసుమవ్యాధులకు వరప్రసాదము వంటిది. పథ్యములేదు అద్భుతమైన గుణమునిచ్చును.

50 మాత్రల సీసా 1 కి రు 1-8-0.

గ్రహణిమాత్రలు

రక్త, జిగట, అతిసార, బాలగ్రహణి కలరా మొదలగు సమస్త విరేచనములకు అమోఘముగా పనిచేయును ఒక మాత్రకే గుణము కనపించును.

25 మాత్రల సీసా 1 కి రు 0-6-0.

శ్యేటలాగు ఉచితము—ఏజెంట్లు కావలెను.

సత్తి వెంకటరెడ్డి,
ఇంద్రియ సంజీవి డిపో, యేలేటిపాడు,
పెనుగొండపోష్టు, పశ్చిమ గోదావరిజిల్లా.

బొబ్బిలి వార్తలు

(స్వకీయవిలేఖరి.)

జస్టిసుపక్షము: రాబోయె ఎన్నికల హడావిడి.

గౌ॥ ప్రధానమంత్రిగారు ఈ పురమునకు వచ్చినవాడి, వారి తాలూకాలో యున్న, పలుకుబడి వలనను, నూతనముగా ఇవ్వట స్థాపింపబడిన, బొబ్బిలి జిల్లా బోర్డు అధికారమునను, రాబోవు శాసనసభ ఎన్నికల ప్రచారము, శక్తివంచనలేక సాగించుచున్నారు. ప్రధాన మంత్రిగారికి, స్వంత నియోజక వర్గమైన పార్వతీపురం కెనిన్యూ డివిజను (బొబ్బిలి, పార్వతీపురం సాలూరు తాలూకాలలో) అందు ముఖ్యముగా తమ స్వంతతాలూకాయ్ని బొబ్బిల తాలూకాలలో వోటర్ల జాబితాలు తమకు అనుకూలించునట్టుగా, హెచ్చు సంఖ్యగా, వోటర్లను చేర్చుచున్నారు. సాలూరు, పార్వతీపురం తాలూకాలలో హెచ్చుగా వోటర్లను చేర్చు బాధ్యత కాంగ్రెసువారిపై యున్నది.

బొబ్బిలి జిల్లాబోర్డు

పైబోర్డు అధ్యక్షులు ప్రధానమంత్రిగారి స్వజాతికి చెందినవారును, వీరికి స్వంత వకీలుగా రాజాంలో పని చేయుచున్న శ్రీయుత చెలికాని శ్రీరంగనాయకులు గారు అనేక కారణములచే పోటీలేకయే యెన్నుకొనబడిరి.

ఇందుకూరుపేట గ్రామపునర్నిర్మాణ కేంద్రములోని పంచాయతీ బోర్డుల మహాసభ.

పైమహాసభ యీనెల 18 తేది ఆదివారము యిందుకూరుపేటలో మద్రాసు రాష్ట్రీయ సహకారబ్యాంకు అధ్యక్షులగు శ్రీ వేమవరపు రామదాసుపంతులుగారధ్యక్షతక్రింద జరగును. నెల్లూరు జిల్లాకలెక్టరుగారగు ఎ. సి. ఉడ్ హెడ్ నుగారు సభ ప్రారంభోత్సవము జరిపెదరు. యావన్మంది పంచాయతీబోర్డు సభ్యులు, గ్రామపునర్నిర్మాణోద్య మాభిమానులు విచ్చేయప్రార్థితులు.

కాకుటూరు లింగారెడ్డి,
ఆహ్వానసంఘాధ్యక్షుడు

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

స్మాలు 1935 సంవత్సరము నెం 695 రు.

బి. వెంకోబరావు ... వాది.

ఎదిరి

1. బొద్దికూర కృష్ణయ్యనాయుడు } ప్రతివాదులు
2. బొద్దికూర చిన్నమ్మ

యీ నెంబరు వాది 1,2 ప్రతివాదులవల్ల తనకు రావలసిన మొత్తం రు. 78-12-0 లు రాబట్టుకొనుటకు పై నెంబరున దావాజేసి యున్నాడు యిందు విషయమై 1 టో ప్రతివాదికి యేదియినా ఆక్షేపణ యున్నయెడల 18-10-35 తేది పగలు 10 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై తెలియపరచుకోవలెను. లేనియెడల యీదావా 1 టో ప్రతివాది పరోక్షమందు తీర్మానింబడునని ఇందువల్ల తెలియపర్చడ మయినది

రేవూరు వెంకటగోవిందరావు,
బి. ఎ. బి. ఎల్.
వాది ప్లీడరు,

అఖిలభారత కాంగ్రెసు సంఘము.

(బెజవాడ గోపాలరెడ్డిగారు.)

అఖిలభారత కాంగ్రెసు సంఘము ఏ.ఐ.సి.సి. యీనెల 17, 18 తేదులలో మద్రాసులో కూడుచున్నది. గాంధిగారు కాంగ్రెసు నాయకత్వమును వహించి, సహాయ నిరాకరణమును ప్రారంభించినప్పటినుండి, ఇది నాలుగవతూరి చెన్నరాజధానియందు సమావేశమగుట. తొలుత శ్రీ సి. విజయరాఘవాచారిగారి అధ్యక్షతక్రింద 1921 సం॥ మార్చి నెలలో బెజవాడలో కూడినది అప్పుడే తిలకు స్వరాజ్యనిధికై కోటిరూప్యములను వసూలు చేయవలయునని, కోటి రాట్నముల పెట్టించవలయునని, కోటిమంది కాంగ్రెసు సభ్యులను చేర్పింపవలయునని తీర్మానించిరి. రెండవతూరి దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు తాత్కాలిక అధ్యక్షులుగను, కీ॥ శే॥ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు ప్రధాన కార్యదర్శిగనుయుండ 1923 సం॥లో విశాఖపట్టణమున సమావేశమైనది. మూడవతూరి మద్రాసు కాంగ్రెసుతోబాటు డాక్టరు అన్సారీ సాహెబుగారి అధ్యక్షతక్రింద 1927 సం॥ డిసంబరులో కూడినది. ఈతూరి బాబు రాజేంద్రప్రసాద్ గారి అధ్యక్షతక్రింద కూడుచున్నది.

దేశీయ మహాజనసభ (నేషనల్ కాంగ్రెసు) సమావేశమున లేని సమయములయందు అప్పటి దేశపరిస్థితులను, సందర్భముల ననుసరించి, కాంగ్రెసు కార్యక్రమమును నిర్ణయించి, అమలు నడుపుచుంటకు యీ ఏ.ఐ.సి.సి. వారికి అధికారముగలదు. తార్కాణమున, 1934 సం॥ మే నెలలో పాట్నాలోకూడిన ఏ.ఐ.సి.సి. శాసనోల్లంఘనమును రద్దుపరచి, శాసనసభా ప్రవేశమును అంగీకరించి, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డును నిర్మించుట స్మరణకు తెచ్చుకొనవచ్చును.

కాంగ్రెసునకు అధ్యక్షులుగ యెన్నుకొనబడినవారే తిరిగి కాంగ్రెసు కూడుకరకు, ఏ.ఐ.సి.సి. అధ్యక్షులుగ నుండగలరు. కాన ఏ.ఐ.సి.సి. కి అధ్యక్షులు సంవత్సర సంవత్సరమునకు మారుచుండగలరు. దేశీయ మహాజనసభ అధ్యక్షుని ఎన్నికయందు పూర్వము కాంగ్రెసు 21 రాష్ట్రములకును ఒక్కొక్క ఓటుమాత్రమే యుండినది. ఈ సంవత్సరమునుండి అట్లుగాక, 500 సభ్యులప్రకారం ఎన్నుకొనబడిన ప్రతి డెలిగేటునకును ఒక ఓటు అధికారముగలదు. పూర్వము 21 లో ఎక్కువ ఓట్లు వచ్చినవారు యెన్నుకొనబడుచుండ, యిప్పుడు మొత్తము డెలిగేట్ల సంఖ్యలో ఎక్కువ వచ్చినవారు వరింపబడుదురు ఒక్కతూరి దేశీయ మహాసభకు అధ్యక్షులైనచో, తర్వాత కాంగ్రెసు ప్రథమ సూత్రమును అంగీకరించి నాలుగణాల సభ్యులుగా చేరిన అధికారరీత్యా ఏ.ఐ.సి.సి. కి సభ్యులయ్యెదరు. నాలుగణాల సభ్యులుగ చేరిన ప్రాత అధ్యక్షులందరును అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ్యులగుదురు ఆవిధముగ యిప్పుడు పండిత మదనమోహన మాలవ్యా, సేలం విజయ రాఘవాచారి, శ్రీయుత సరోజినీనాయుడు, డాక్టరు యం. ఏ. అన్సారి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, జవహరిలాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్ గార్లు ప్రాతఅధ్యక్షుల హోదాలో సభ్యులుగనున్నారు. ప్రాత అధ్యక్షులైన మహాత్మాగాంధి, యస్. శ్రీనివాసయ్యంగారలు నాలుగణాల సభ్యులుగ చేరనందున వారు సభ్యులుకారు. ఏ.ఐ.సి.సి. సంవత్సరమునకు రెండు మూడు పర్యాయములన్న, ఎక్కువసార్లు సాధారణముగ కూడదు. దేశీయ మహాజనసభ

ముగియుటకును విషయ నిర్ణయసభకు, ఏ.ఐ.సి.సి. సభ్యులే సభ్యులగుదురు.

దేశీయ మహాజనసభ అధ్యక్షులు, 15 మందికి ఎక్కువకాని ఏ. ఐ. సి. సి. కార్యనిర్వాహక వర్గమును నియమించును. ప్రస్తుత కార్యనిర్వాహకవర్గము యీవిధముగ నున్నది.

అధ్యక్షులు, బాబు రాజేంద్రప్రసాద్, కార్యదర్శులు, ఆచార్య కృపాలిని, డాక్టర్ సయ్యద్ మహమ్మద్ పండిత జవహరిలాల్ నెహ్రూ, కోశాధికారి, జమ్నలాల్ బజాజ్, ఇతరసభ్యులు, 1. డాక్టరు పట్టాభిసీతారామయ్య 2. సరోజినీనాయుడు 3. గంగాధరరావు దేశపాండే 4. జయరాందాస్ దౌలత్ రాం 5 కె యఫ్. నారిమన్ 6. వల్లభాయిపటేల్ 7. సురేంద్రమోహన మైత్రా 8. పురుషోత్తమదాస్ టండన్ 9. అబ్దుల్ గఫర్ ఖాన్ 10. సర్దార్ శార్దూల్ సింగ్ (వీరు యిటీవల రాజీనామానొసగిరి.) ఆచార్యకృపాలినిగారు ఏ. ఐ. సి. సి. సభ్యులు కానిపోయినను, కార్యనిర్వాహకవర్గ సభ్యులుగ నియమింపబడిరి.

కాంగ్రెసు 21 రాష్ట్రములును, ఏ. ఐ. సి. సి. కి పంపవలసిన గరిష్ఠ (Maximum) సంఖ్య యీ క్రిందగ నున్నది.

అజ్మీరు 3, ఆంధ్ర 11, అస్సాం 2, బీహార్ 16, బెంగాల్ 23, బీరార్ 3, బొంబాయి 3 బర్మా 6 సి. పి. మరాఠీ(నాగపూర్) 3, ఢిల్లీ 3 గుజరాత్ 6, కర్ణాటక 7, కేరళ 4, మహాకోశల (జబ్బల్ పూర్) 6, మహారాష్ట్ర 8, సరిహద్దు ప్రాంతము 2 పంజాబ్ 16, సింధు 4, తమిళ నాడు 12, యు. పి. 22, ఉత్కళ్ 6, మొత్తము 166, అధికారరీత్యాసభ్యులు 8 కల్లు 174 మంది ఇకముందు 6 వేల సభ్యుల కొకరిని చొప్పున రాష్ట్రములు ఏ. ఐ. సి. సి సభ్యుల నెన్నుకొని పంపును. ఈతూరి ఆంధ్రదేశము నుండి 7, 8 సభ్యులకన్న యెక్కువ యుండజాలరు. ఆంధ్రదేశమునుండి లక్నో కాంగ్రెసుకు యెన్నుకొనబడు డెలిగేట్లుందరుకూడి, సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటు పద్ధతిప్రకారము జనవరిలో క్రొత్త ఆంధ్రసభ్యులను యెన్నుకొందురు.

ప్రస్తుతము ఆంధ్రసభ్యులుగ నున్నవారి పేర్లు:- 1. దేశభక్త కొండ వెంకటప్పయ్యగారు 2. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుగారు యం. యల్. ఎ. 3. టంగుటూరి ప్రకాశంగారు 4. డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు, 5. ఆచ్యుతేవర కాశేశ్వరరావుగారు, 6. బులుసు సాంబమూర్తిగారు 7, దండు నారాయణరాజుగారు 8. తెన్నేటి విశ్వనాధంగారు 9. బెజవాడ గోపాలరెడ్డిగారు 10. కల్లూరి సుబ్బారావుగారు 11 స్వామి నారాయణానంద్ గారు.

తమిళనాడు సభ్యులు:- 1 రాజగోపాలాచారిగారు (వీరు రాజీనామా నొసగిరి.) 2 సత్యమూర్తిగారు యం. యల్. సి. 3. ఆవంట రుక్మిణమ్మగారు యం యల్. ఎ. 4. యం. భక్తవత్సలంగారు 5. యస్. వెంకటాచలంగారు 6. ఆదికేశవులు నాయకర్ గారు 7. డాక్టరు గోపాలస్వామిగారు (మధుర) 8. అవనాశిలింగంచెట్టియార్ యం. యల్. ఏ. 9. కె. వి. వెంకటచలరెడ్డిగారు (సేలం) 10 యస్. నారాయణన్ (తిరుప్పూరు) 11 సి. వెంకటరంగనాయుడుగారు. (12) శ్రీమాన శంకర్ గారు.

పార్లమెంటరీబోర్డు అధ్యక్షులైన భూలాభాయి దేశాయిగారు ఏ. ఐ. సి. సి. సభ్యులుగారు.

మోతీలాల్ నెహ్రూగారు కాంగ్రెసుకిచ్చిన స్వరాజ్య భవనము (అలహాబాదు) ఏ. ఐ. సి. సి. కార్యాలయము.

ఒకరిపేర మరియొకరు ఓటుచేయుట.

వారంటులేకనే అరెస్టు చేయుటకు బిల్లు.

శాసనసభ యెన్నికలలోను, లోకల్ బోర్డుల ఎన్నికలలోను ఒకరిపేర మరొకరు వోటుచేయువో దానిని వారంటులేకనే అరెస్టుచేయదగిన నేరముగా పరిగణింపవలెననియు, అవసరమైనచో అనుమానింపబడినవారు విచారణ యగువరకు చెర సాలలో నుంచబడవచ్చుననియు, ప్రభుత్వము వారు ప్రతిపాదించిన బిల్లు 8 తేది బొంబాయి శాసనసభలో ఆమోదింపబడెను.

గత బొంబాయి మునిసిపల్ కార్పొరేషను ఎన్నికల సందర్భమున వోటర్ల పోలింగుస్టేషను లకుపోగా తమపేర నెవ్వరో వచ్చి వోటుచేసి పోయినట్లు 1800 మంది కనుగొనిరి.

పండిత డి. గోపాలాచార్యులువారి

జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కృశించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేజిక్కి, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వమంతయు కలుగజేసి, నూతనశక్తి ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్ద సీసా రు 3_ 4_0.
చిన్న సీసా రు 1_12_0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము
పోస్టుబాక్సు నెం 287, మద్రాసు.

"జమీన్ రైతు ప్రెస్‌లో" అచ్చుపనులు అందముగ చేసి యివ్వబడును.



రతిమాత్రలు

స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్చుటకివియే?

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో గొప్ప రోగికీశ్వరవర్ధ గ్రహించి ముసలితనము లోకములో లేకుండ చేయుటకు వీర్యపటుత్వము లేనివారికి లేపనశక్తి కలిగించుటకు సంతానప్రాప్తిలేని స్త్రీలకు పుత్రవిక్షు పెట్టుటకు ప్రయత్నించి ఈమహారోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సందేహించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా! గుణములేనిచో డబ్బు వాపసు చేతుము. అరగంటలో వీర్యమును రాయివలెచేసి రమించుటకు ఉల్లాసము కలుగచేయుటలో గవ్వనకైపనికిరావు. చూచెదరేల కార్డువ్రాయుము.

డాక్టరు
ఎ. సాంబమూర్తి.
చికాకోలు.

60 మాత్రలు 5-0-0
శాంపిల్కు 80 మాత్రలు రు. 8-0-0

స్టౌ బీడి



ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.

మదన్ థియేటర్సు, లిమిటెడ్, కలకత్తా వారి రాణి - ప్రమీల త్వరలో వచ్చుచున్నది.

తేది ఎదురుచూడుడు !! త్వరలో తప్పక ప్రదర్శింపబడును. తేది ఎదురుచూడుడు !!

ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

ముద్దులొలుకు క్రొత్త హాలులో

కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషన్ వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం

SATI-ANASUYA

సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును.

నీతి నాకు వగు కథ! కథకుకళలు తెచ్చిన నటులు!!



తుంగల చలపతిరావు
యస్. పి. లక్ష్మణస్వామి.
యం. గోపాలరావు.
యన్. కృష్ణమాచారి.
మిస్. డి. కోటిరత్నం
డి. లీలాకుమారి.
డి. వెంకుబాయి.
రంగపుష్ప చిత్ర

మొదలగు పేరుపొందిన నటకులు ఇందు పాల్గొనియున్నారు.

చిత్ర పర్వమొనర్చు చక్కని దృశ్యములు !

హాయిగొల్పుపాటలు ! అమృతబిందువులవంటి మాటలు!

మృదుమధురమగు పాటలు ! కోకిల గానమును ధిక్కరించు గానము !

టి. బాబురావు,
మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్,
ప్రొప్రయిటరు.

Printer, Publisher. and Editor—N. Venkatrama Naidu – ZaminRyot Press, Gandhi Chowk, Nellore.